# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 14 | Issue 7 | జూలై 2024


*నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?*

*కీర్తన 8:4*



# దైవ కుమ్మరి

నేనెంతటివాడను
2 సమూ 7:18

## దేవుని మదిలో ఉండుటకు నేను ఏ పాటి వాడిని?

## ప్రథమ పంక్తి

# మట్టిముద్ద మనస్సు



అబ్బా! ఎంతో నొప్పి, బాధ, ఇదంతా భరించలేను. నన్ను త్రొక్క వద్దు. నా తలంతా తిరిగిపోతోంది. అంతా మసకబారు తోంది. మంటల్లోకా... వద్దు"!!- బహుశా కుమ్మరి దొడ్డిలోని మట్టి ముద్ద వేదన ఇలా ఉండి ఉండవచ్చు. బయటి నుండి చూసేవారికి ఏమాత్రం విలువ లేని మట్టిని ఎంచుకోవడం ద్వారా కుమ్మరికి బాధ కలుగుతుంది అని అనిపించవచ్చు అయితే కుమ్మరి – "నేను నీతో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తాను, నిన్ను సారె పై పెట్టి చక్కగా రూపిస్తాను. నువ్వు ఎంతో మృదువుగా అందంగా తయారవుతావు. ఒత్తిడిలో పగిలిపోకుండా కాపాడటం మరియు కొలిమిలో మాడిపోకుండా చూడటం కూడా నా కర్తవ్యమే. "అందంగా రూపించబడి అమ్మకానికి పెట్టబడిన కుమ్మరి చేతి ఘటాలు, ఆయన తీసుకున్న జాగ్రత్తని ఇలా తెలియజేస్తున్నాయి- "కుమ్మరి నా పట్ల చేసిన ప్రతీ ప్రక్రియ నాకు ఎంతో బాధని, ధుఖాన్ని తీసుకొచ్చింది. అయితే ఈ రోజు నేను ఎంతో మృదుమైన, అద్భుతమైన ఘటంగా చేయబడ్డాను. నేను త్వరలో ఎవరో ఒకరికి ఉపయోగపడగలను అన్న ఆలోచన నాకు ఎంతో సంతృప్తిని ఇస్తుంది".

తాను పొందిన రూపాంతరాన్ని తలుచుకుంటూ మట్టి ముద్ద హృదయం కృతజ్ఞతతో ఉప్పొంగుతోంది. ఒకనాడు ఏమాత్రం పనికిరాని మట్టి పై కుమ్మరి ఎంతో ఓర్పుతో వ్యవహరించి, ఒక్కొక్కప్రక్రియ లో దానిపై పని చేస్తూ, దాన్ని అద్భుతమైన పాత్రగా తయారు చేశాడు. కుమ్మరి శాలలో ఇటువంటి అనేక స్వరాల్ని మనం వినగలం. యెషయా 64:8- "యెహోవా, మేము జిగట మన్ను. నీవు మాకు కుమ్మరివాడవు. మేమందరము నీ చేతి పనియైయు న్నాము" అని అంటుంది. అవును, దేవుడు మనల్ని రూపిస్తూ ఉంటారు. దేవుడు గొర్రెల కాపరియైన దావీదుని తీసుకుని ఘనమైన రాజుగా చేశారు. తనను నిర్లక్ష్యం చేసిన కుటుంబం నుండి దావీదుని ఎన్నుకొని, సౌలు వంటి అనేకమంది ద్వారా అతని ముందు సవాళ్లు నిలిపి, అతనిలో గొప్ప యోధుని లక్షణాలను వృద్ధి చేశారు. నాయకుడిగా, రాజుగా తాను చేసే అన్ని పనులపై దేవునిపై ఆధారపడేలా నడిపించాడు. అందుకే దావీదు అనేక కీర్తనలలో- "దీన దశలో ఉన్నప్పుడు ఆయన నన్ను జ్ఞాపకము చేసుకొనెను, జిగట గల దొంగ ఊబి నుండి రక్షించెను. అందును బట్టి దేవునికి స్తోత్రాలు" అని కీర్తించాడు అలాగే సర్వసృష్టినీ ఒక్క మాట చేత సృజించిన దేవుని ఘన మహాసత్యాన్ని ప్రతిబింబిస్తూ, ఆ సృష్టి అంతటిలో చిన్న చుక్కయైన మానవుడిని జ్ఞాపకం చేసుకోవడానికి నరపుత్రుడు ఏ పాటి వాడు? అని అనకుండా ఉండలేకపోతాడు (కీర్తన 8:4-9). మనం మనకోసం ఏమైనా ప్రణాళీకరించుకున్నా లేకపోయినా దేవుడు మాత్రం మన గురించి ఆలోచిస్తూ, మనకై ప్రణాళికలు రచిస్తూ, వాటిని అమలు చేస్తూ, తన చిత్తాన్ని మన ద్వారా జరిపించుకుంటాడు.

దేవుడు మనకు ఇచ్చే ఆశీర్వాదాలు మనల్ని స్వలాభం వైపుకు కాక, అణుకువ దయాళత్వం వైపుకు నడిపించాలి. దేవుని చిత్తానికి అనుగుణమైన క్రియల్ని మనం జరిపించినప్పుడు దేవుడు సంతోషిస్తాడు, ఘనపరచబడతాడు. ఎప్పుడైనా మనకి మనమూ మట్టిముద్ద వలె కష్ట పరిస్థితుల్లో ఉంటూ భరించలేని గొప్ప బాధని అనుభవిస్తున్నామనిపిస్తుందో అప్పుడు దేవుడు మనల్ని త్రుంచక, తన ఉద్దేశప్రకారమైన, ఉపయోగకరమైన ఘటంగా రూపిస్తున్నారని మనం అర్థం చేసుకోవాలి. ఏవిధంగానైతే మట్టిముద్ద కుమ్మరి చేతిలో రూపాంతరం చెందుతూ ఉంటుందో, మనం కూడా ఘనతకైన పాత్రలుగా మారుతూ అందరికీ ఉపయోగపడాలని దేవుడు మనల్ని సైతం రూపిస్తూ ఉన్నారని మనం అర్థం చేసుకోవాలి. ఆయన రూపించే ప్రక్రియకి తల వంచుతూ ఆయనకి ఉపయోగార్థమైన, అందమైన, గౌరవప్రదమైన పాత్రలుగా మారుదాం. దేవుడే మనల్ని నలుగగొడుతూ, రూపిస్తూ అనేకమందికి ఉపయోగకరమైన వారిగా మార్చును గాక, ఆమెన్!.

– **మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం

యెహోవా, నీవే మాకు తండ్రి, మేము జిగటమన్ను నీవు మాకు కుమ్మరివాడవు. మేమందరము నీ చేతిపనియై యున్నాము. యెషయా 64:8.

కుమ్మరి, తన చేతిలో పూర్తిగా ఒదిగిన మట్టి ముద్దతో ఏదైనా రూపించగలడని మనం చూడగలం. రూపింపబడడానికి సంపూర్ణ సమర్పణ అవసరం
– కోరి టెన్‌బూమ్

మనము నిర్మింపబడిన రీతి ఆయనకు తెలిసేయున్నది. మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసికొనుచున్నాడు. కీర్తన 103:14

పుంటి మచ్చలతో ఉన్న కుమ్మరి హస్తాలపై నమ్మకం ఉంచండి. ఆయనను మిమ్మల్ని రూపించనివ్వండి. ఆయనది అత్యద్భుత ప్రణాళిక.

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur, Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



సువార్త చేరని వారికి సువార్త అందించే మిషన్‌లో నా తోటి భాగస్వాములైన మీ అందరికీ శుభాలు.

జూన్ లో ఉండే పెరియమలై దినోత్సవం తర్వాత ఎఫ్ఎంపిబి వారికి జూలై నెల ఎంతో ముఖ్యమైనది. ఎందుకంటే, స్నేహితుల సావార్తిగా ప్రార్థనా దళం వారి చారిత్రాత్మక ఉత్తర భారత దేశ పరిచర్యా అడుగు 1971లో జూలై నెలలోనే పడడం జరిగింది. ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాలలోని ప్రజలు రక్షకుని గురించి తెలుసుకోవడానికి ఎంతో ఎదురుచూస్తూ, రక్షించబడి పరలోక రాజ్యాన్ని చేరాలని కోరుకునేవారు. ఆ సమయంలో దేవుడు మన మొట్టమొదటి ఉత్తర భారతదేశం మిషనరీలైన రెవ వై హిల్కియా గారు, వారి భార్య డైసీ హిల్కియా గార్ల తో 1971 జులై 23 వ తారీఖున బస్తీలో పరిచర్యా అడుగు వేయించారు. దేవుడు ఉత్తర భారత దేశంలో వేయించిన ఆ మొట్టమొదటి మిషనరీ అడుగు వలన అక్కడి వివిధ ప్రాంతాల్లోని ప్రజలకు సువార్తను అందిస్తూ వారికి రక్షణను నిత్యజీవాన్ని అందించుటకు, అందుకు తగిన మూల్యం చెల్లిస్తూ పరిచర్య చేసేందుకు ఎఫ్ఎంపిబిని ఉపయోగించుకున్నారు. తన ద్రాక్ష తోటలో పనిచేస్తూ సువార్త అందని వారికి సువార్త అందించడమే మన జీవితంలోని ముఖ్య ఉద్దేశ్యంగా చేసుకుని, ప్రభువు తోటలో పని చేసేందుకు అనేక మంది పని వారిని పంపమని ఎంతో తీవ్రంగా ప్రార్థన చేయవలసి ఉంది.

“అన్ని విషయములు యందు నాకు స్వాతంత్రం ఉన్నది” అని 1 కొరంథీ 10: 23 తెలియజేస్తుంది, అయితే అన్నీ ఉపయోగకరమైనవి కాదు. అన్ని విషయములు యందు నాకు స్వాతంత్రం ఉన్నది, అయితే అన్నీ నిర్మాణాత్మకమైనవి కాదు. యేసుక్రీస్తు విశ్వాసిగా నేను చేస్తున్నది మంచో కాదో అని మాత్రమే కాక ,అది ఇతరుల ప్రయోజనార్థమో కాదో అని కూడా చూసుకోవాలి. కాబట్టి మనం సమస్తం నిర్మాణాత్మకంగా ఉండేలా చూసుకుంటూ, ఆ పనులు ఇతరులకు ఉపయోగకరంగాను వారిని సరిదిద్దేలా ఉండేలా కూడా చూసుకోవాలి.

రెండు నెలల ఆర్భాట మెరుపు ప్రచార దుమారం సద్దుమణిగి ప్రభుత్వం ఏర్పడింది. దేవుని పిల్లలుగా, ప్రభుత్వం కొరకు క్రమం తప్పకుండా ప్రార్థన చేసే బాధ్యత మనకు ఉంది మరియు ఆ నాయకులు అణగారిన వారి ఉద్ధరణ కోసం తగిన పనులు చేసేలా మరియు దేశ అభివృద్ధి పథం కోసమూ ప్రార్థించాలి.

## 2024 తమిళనాడు రాష్ట్ర వార్షిక సదస్సు

దేవుని మహా కృపతో 2024 మే 16- 19 తారీఖులలో సేలంలో ఉన్న బేతేలు నందు తమిళనాడు రాష్ట్ర వార్షిక సదస్సు నిర్వహించబడింది. ఈ సంవత్సరం ఈ ప్రార్థనా సదస్సుకు పిల్లలు, పెద్దలతో కలుపుకొని 3159 మంది హాజరయ్యారు. మే 16న గుజరాత్ సిఎన్ఐ డయోసెస్ బిషప్ గారైన, ఘన రెవ సిల్వాన్స్ క్రిస్టియన్ గారు ఈ సదస్సును ప్రారంభించారు. 17వ తారీఖున దేశం కోసం 12 గంటల ఉపవాస ప్రార్థన నిర్వహించబడింది. ఆ ప్రాంతమంతా ప్రార్థనాత్మతో నింపబడింది. దేవుడు ప్రసంగీకులను శక్తివంతంగా ఉపయోగించుకుని విచ్చేసిన వారందరితో అద్భుతంగా మాట్లాడారు. అనేకమంది దైవ పరిచర్యకు తమ జీవితాలను సమర్పించుకున్నారు. నిర్వాహక బృందం వారు, ఇతర కమిటీల వారూ వచ్చిన వారందరికీ ఆహార, వసతి సేవా సదుపాయాల

ను అద్భుతంగా అందించారు. దేవునికి మహిమ కల ుగును గాక.

## ఉత్తర జోను మిషనరీల ప్రార్థనా సదస్సు

ఉత్తర జోను మిషనరీల ఆత్మీయ ఉజ్జీవ ప్రార్థనా సదస్సు మే 20వ తారీఖున కోలకతా బైబిల్ కాలేజ్ ఆఫ్ ఈసీఐ నందు నిర్వహించబడింది. ఆ మిషనరీలకు వాక్యోపదేశం చేసేందుకు దేవుడు నాకు ఎంతగానో సహాయం చేశారు. మిషనరీలు, వారి కుటుంబీకులు మరియు పిల్లల మధ్య సమయాన్ని గడపడం నాకు ఎంతో అద్భుతంగా తోచింది.

## ఆర్థిక పర్యవేక్షణ కమిటీ

2023 పెన్షన్ పథకాన్ని సమీక్షించే ముఖ్యమైన అంశంతో ఈ కూడిక ఏర్పాటు చేయబడింది. 2024 పాలసీ ప్రకారం, ఒక సరికొత్త పెన్షన్ పథకం గురించి చర్చించి, దానిని కార్య నిర్వహణా కమిటీ కు సిఫార్సు చేయడం జరిగింది.

కేంద్ర కార్యాలయ సిబ్బంది రిట్రీట్

మే 30, జూన్ 1వ తారీఖులలో ఏలగిరి కొండలలో మన కేంద్ర కార్యాలయ సిబ్బంది, వారి కుటుంబీకుల కోసం స్టాఫ్ రిట్రీట్ ని కలిగి ఉన్నాం. ఈ కార్యక్రమానికి మన సీనియర్ మిషనరీలు మరియు బయట నుండి వచ్చిన కొంత మంది నాయకులూ విచ్చేసి మన సిబ్బందితో మాట్లాడారు.

## 218వ కార్యనిర్వాహ కమిటీ భేటీ

2024 జూన్ 7, 8 తారీఖుల్లో అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర నహర్ లగున్ లో 2018 వ కార్యనిర్వాహ కమిటీ భేటీ జరిగింది. మిషన్ ఫీల్డ్‌లలో జరిగిన ఈ ప్రార్థనా కూడుకకు సుదూర ప్రాంతం నుండి వచ్చిన కార్యనిర్వాహ కమిటీ సభ్యులందరి బట్టి నేను దేవుని స్తుతించాను. ఈ భేటీలో అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వాటిని ఆచరించడానికై దేవుడు అందరికీ శక్తిని, జ్ఞానాన్ని అనుగ్రహించునట్లు మీరు ప్రార్థించాలని కోరుకుంటున్నాను.

## అస్సాం రాష్ట్ర మజూలీ ఫీల్డు సందర్శన

కార్యనిర్వాహక కమిటీ భేటీ తర్వాత, వచ్చిన సభ్యులు వారి కుటుంబీకులు అస్సాం రాష్ట్రంలోని మజూలీ ద్వీపాన్ని సందర్శించి అక్కడ మిషనరీలు, విశ్వసులతో కలిసి ఆదివారపు ఆరాధనలో పాల్గొన్నారు. అక్కడ తమ కుటుంబాలతో కలిసి పరిచర్య చేస్తున్న యవ్వన మిషనరీలు ఎంతో ఆసక్తితో, కఠిన శ్రమల మధ్య పరిచర్య చేస్తున్నారు. వీరందరికీ మీ ప్రార్థనల అవసరత ఉంది.

## మిజోరంలో ఐఎంఏ జాతీయ నాయకుల శిఖరాగ్ర సమావేశం

2024 జూన్ 11 నుండి 13 తారీఖులలో మిజోరం రాష్ట్ర రాజధాని ఐజ్వాల్ లో ద ఇండియా మిషనరీస్ అసోసియేషన్ వారు జాతీయ నాయకులకై సమావేశాన్ని నిర్వహించారు. అందులో పాల్గొని, వివిధ మిషనులు సంఘాలకు చెందిన నాయకులను కలిసే అవకాశం నాకు లభించింది. ఈ ప్రార్థనా కూడికని మిజోరం రాష్ట్రంలోని అతిపెద్ద డినామినేషన్ అయిన సైనాయిడ్ ఆఫ్ మిజోరాం ప్రెస్బిటేరియన్ వారు నిర్వహించారు. ఈ సమావేశ చివరి రోజున స్థానిక సంఘ పెద్ద, మిజోరం రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడాయైన సహోదరుడు బల్లారాధనలో బల్లను పంచిపెట్టారు. జూన్ 14వ తారీఖున ఐఎంఏ వారి వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది.

**జూలై నెలలో నిర్వహించబోయే కార్యక్రమాల కోసం మీ అందరి ప్రార్థనలను కోరుతున్నాను.**

## కొత్త మిషనరీలకు దిశా నిర్దేశం

జూన్ 20వ తారీఖున నిర్వహించబడిన ఇంటర్వ్యూలలో ఎంపికైన మిషనరీల కోసం ఒక వారం హెచ్ ఆర్ డి వారి ద్వారా ద్వారా దిశా నిర్దేశ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఇది జులై 2 నుండి ప్రారంభం అవుతుంది. ఈ శిక్షణార్థ మిషనరీల కొరకు, వీరికి సలహా సంప్రదింపుల ఇచ్చే సీనియర్ మిషనరీల కొరకూ దయతో ప్రార్థించండి.

## ఉత్కళ ప్రాంతం మరియు ఎస్‌డబ్ల్యూబిఆర్ సందర్శన

నేను మరియు మన ఫీల్డు కార్యదర్శి గారూ కలసి ఒడిస్సా రాష్ట్రంలో ఉన్న ఉత్కళ మిషనరీలను సందర్శించాలని, ఆ

తరువాత జూలై 4వ తారీఖున సంతాల్, వెస్ట్ బెంగాల్ ప్రాంతాన్ని సందర్శించాలని ప్రణాళికరించుకుంటున్నాం.

**జార్ఖండ్ రాష్ట్ర దుమ్కాలో ఓటీసీ బోర్డు వారి ప్రార్థనా కూడిక**

జూలై 10 వ తారీఖున జార్ఖండ్ రాష్ట్ర దుమ్కాలో ఎఫ్ఎంపిబి నాయకులతో ఎన్ఈఎల్సి మోడరేటర్ గారు మరియు వారి సంఘ నాయకులతో కూడిన ద అవుట్ రీచ్ ట్రైనింగ్ సెంటర్స్ బోర్డ్ ప్రార్థనా కూడిక ఉండబోతోంది.

**పశ్చిమ జోను మిషనరీలకు మరియు ఎన్ఐఎం లో ఉన్నవారికి సిసిసి శిక్షణ**

పశ్చిమ జోను మిషనరీలకు మరియు ఎన్ఐఎంలో శిక్షణ తీసుకుంటున్న మిషనరీలకు రెండు వేర్వేరు మిశ్రమ సంస్కృతుల ఉత్తర ప్రత్యుత్తర శిక్షణా శిబిరాలని నిర్వహించబోతున్నాం.

**ఎన్ఐఎం మిషనరీ శిక్షణార్థుల పట్టభద్ర కార్యక్రమం**

ఎన్ఐఎంలో శిక్షణ పూర్తి చేసుకున్న 10 మంది మిషనరీల గ్రాడ్యుయేషన్ కార్యక్రమం జులై 19న ఉండబోతుంది. ఆ తర్వాత వారు, వారి వారి మిషన్ ఫీల్డ్లకు వెళ్తారు. వీరందరికై ప్రార్థించండి.

ఎఫ్ఎంపిబి తో అద్భుతమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉంటూ, ప్రార్థన మరియు ఇతరత్రా సహాయ సహకారాలు అందిస్తున్న మీ అందరికీ కృతజ్ఞతలు. మీ అందరినీ మా ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకుంటూ ఉంటాం. మీ ప్రార్థనల ద్వారా సువార్త చేరని భారతీయులకు సువార్త అందించడంలో మాకు ఎంతో సహాయకరంగా ఉంటాయి. దేవుడు మీతో సదా కాలం ఉండును గాక !

ప్రభువు పరిచర్యలో మీ సహ సేవకుడు



రెవ జాన్ బెర్లిన్ ఎస్

# అభినందనలు



2024 మే 21వ తారీఖున సిఎన్ఐ ఈస్టర్న్ హిమాలయ డయోసెస్ కి బిషప్గా నియమితులైన ఘన రెవ. రోషన్ తాప గారికి ఎఫ్ఎంబి కుటుంబ తరఫున శుభాభినందనలు తెలియజేస్తున్నాం. వీరు రాంచీలో ఉన్న గోస్నర్ థియొలాజికల్ కళాశాల యందు బిటిహెచ్ ని, కేరళలో ఉన్న ఏషియా థియొలాజికల్ కళాశాల నందు బీడీ ని పూర్తి చేశారు. వీరు, గత 26 సంవత్సరాలుగా ఆ డయాసిస్ ద్వారానే ప్రెస్ బైటర్ గా పరిచర్య చేస్తున్నారు. వీరి భార్య శ్రీమతి సుమన్ కందుల్న, కుమారులు అర్పణ్ , అనుజ్ లు డార్జిలింగ్ లో ఉంటారు. వీరు, ఎఫ్ఎంపిబికి అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించారు. వీరిని దేవుడు తన మహిమార్థం బలపరుస్తూ తన ఘనమైన మార్గంలో నడిపించాలని కోరుకుంటూ, నిరంతరం ప్రార్థిస్తున్నాం.

**– రెవ. రాబిన్సన్ హసక్**

ప్రాదేశిక కార్యదర్శి– మిషన్ మొబలైజేషన్, ఉత్తర– ఈశాన్య భారతదేశం ఎఫ్ ఎంపిబి, న్యూఢిల్లీ

# దేవుని చేత ఆశీర్వదించబడటానికి నేను ఏపాటి వాడిని?

2024 తమిళనాడు రాష్ట్ర వార్షిక సదస్సు కోసం "నేను ఏపాటి వాడిని ?"ని శీర్షికగా తీసుకోవడం జరిగింది. 2 సమూయేలు 7:12 13 లలో దేవుడు దావీదుని ఆశీర్వదిస్తూ- "నీ దినములు సంపూర్ణములగునప్పుడు నీవు నీ పితరులతో కూడా నిద్రించిన తరువాత నీ గర్భములో నుండి వచ్చిన నీ సంతతిని హెచ్చించి, రాజ్యమును అతనికి స్థిరపరచెదను. అతడు నా నామ ఘనత కొరకు ఒక మందిరము కట్టించును. అతని రాజసింహాసనమును నేను నిత్యముగా స్థిరచెదను" అని అన్నారు. అందుకు దావీదు ఎంతో వినమ్రంగా, "నా ప్రభువా యెహోవా, ఇంతగా నీవు నన్ను హెచ్చించుటకు నేను నెంతటివాడను? నా కుటుంబం ఏపాటిది?" అని అన్నాడు. 2 సమయాలు 7:18 దావీదు తన జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలని చూస్తూ విజయవంతమైన జీవితాన్ని జీవించాడు. అతను తన జీవితంలో ఎంతో గొప్ప ఎత్తుకు వెళ్ళినప్పటికీ పాపం ద్వారా ఎంతో ఆఘాతమైన జీవితాన్నీ చూశాడు. 2 సమయేలు 7:1,2 గమనించినప్పుడు- యెహోవా నల ఎదిక్కుల అతని శత్రువుల మీద అతనికి విజయమిచ్చి అతనికి నెమ్మది కలుగజేసిన తరువాత రాజు తన నగరి యందు కాపురముండి నాతాను ప్రవక్తను పిలువనంపి, నేను దేవదారు మ్రానుతో కట్టిన నగరమందు వాసము చేయుచుండగా దేవుని మందసము డేరాలో నిలిచి ఉన్నది " అని అన్నాడు. నెమ్మది కలిగిన తర్వాత దావీదు ఆలోచనలు ఎక్కడ ఉన్నాయో చూడండి. అతడు ఒక సామాన్యమైన మనిషైయుండి నగిషీ చేసిన దేవదారు భవనంలో నివసిస్తూ, దేవుని మందసం డేరాల మధ్య ఉండటాన్ని గురించి చింతిస్తున్నాడు. తాను దేవుని కోసం ఒక మందిరాన్ని ఎప్పుడు నిర్మించగలనా? అని ఆత్రుతతో తనలో తాను ప్రశ్నించుకుంటున్నాడు. దేవుడు మనల్ని కష్టనష్టాల నుండి విడిపించి మన అవసరాలను తీర్చినప్పుడు, మనం మన స్వలాభం గురించే ఆలోచిస్తాం కానీ, దేవుని గురించి ఏమాత్రం ఆలోచించం.

నేటి దినాన క్రైస్తవులు ఆశీర్వాద బోధనల వైపే ఆకర్షితుల వుతున్నారు. ఆశీర్వాద బోధనలు అంటే ఏమిటి ? అది,"దేవా నువ్వు నన్ను ఎంతో ఆశీర్వదించి నెమ్మది అనుగ్రహించావు, నాకు దేవదారు ఇంటిని ఇచ్చావు అందుకై నీకు స్తోత్రములు. అయితే నాకు ఇది సరిపోదు! ఎందుకంటే, నేను రాజ కుమారుడిని. నాకు బంగారు తాపడంతో చేసిన ఇల్లు కావాలి. నేను ఏది అడిగితే అది అనుగ్రహించే దేవుడివి నీవు కదా. నన్ను ఆశీర్వదించే వాడివి నీవే కదా"!! అని ప్రార్థించడం. నేటి సంఘాలలో పరిచర్యా భారం, మిషను దర్శనం కృశించి పోవడానికి కారణం ఏమిటి? సంఘం లో పరిచర్యకు సంబంధించిన సమర్పణ ఎందుకు పూర్తిగా తగి పోతోంది? పరిచర్య కోసం ముందుకు వచ్చే యవ్వనస్థుల సంఖ్య ఎందుకు తగ్గిపోతోంది? ఇటువంటి అనేక ప్రశ్నలకు మన దగ్గర వివిధ రకాల కారణాలు ఉండవచ్చు. అయితే, వీటన్నిటికీ ముఖ్యమైన ఒక కారణం- తప్పుడు బోధ అని మనం చెప్పవచ్చు. అది క్యాన్సర్‌లా మన సంఘాల్లోకి చొరబడి సంఘాన్ని నాశనం చేస్తూ ఉంది. దేవుడు మనల్ని ఆశీర్వదిస్తారు, అది నిజమే!

ఆదికాండం 12.2,3లలో దేవుడు అబ్రహాముతో- నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేతును నీవు ఆశీర్వాదముగా నందువు. నిన్ను ఆశీర్వదించు వారిని ఆశీర్వదించెదను. నిన్ను దూషించు వాని శపించెదను. భూమి యొక్కసమస్త వంశములు నీ యందు ఆశీర్వదించబడునని అబ్రహాంతో అనెను". నేడు మనం, మన సంఘానికీ దేశానికీ ఆశీర్వాదకరంగా ఉండాలన్న విషయాన్నే మర్చిపోతున్నాం, పరిచర్య గురించిన భారం నశిస్తోంది . ఆశీర్వాదాలన్నీ మనకే కావాలని ఆశిస్తున్నాం. ఇటువంటి తప్పుడు బుద్ధి ఎక్కడి నుంచి బయలుదేరింది? అని మనం చూసుకున్నప్పుడు రెండు కారణాలని మనం గుర్తించవచ్చు-

1. దేవుని ఆశీర్వాదాలు ప్రాపంచిక వస్తు సంబంధమైనవి అని అనుకోవడం 2. దేవుని ఆశీర్వాదాలు కేవలం నాకోసమే అని అనుకోవటం

దేవుని ఆశీర్వాదాలు కేవలం ప్రాపంచిక, భౌతికమైనవి అని ప్రజలు అనుకోవడం వలన, వ్యక్తులు ఒక ఒక సంఘం నుండి మరొక సంఘానికి, ఒక పాస్టర్ నుండి మరొక పాస్టర్ దగ్గరికి వెళ్ళటానికి ఇష్టపడుతూ ఉంటారు. అలాగే వారు, శక్తి కలిగిన మిషనరీలను వెతుకుతూ వారి వైపు పరుగులు తీస్తూ ఉంటారు. దేవుని ఆశీర్వాదాలు కేవలం భౌతికమైనవి, ప్రాపంచికమైనవి కావు. అయితే దేవుడు మనకు ప్రాపంచిక ఆశీర్వాదాలు కూడా ఇస్తారు. అయితే ఆ

ఆశీర్వాదాలను మనం కేవలం మన స్వలాభం కోసం మాత్రమే వినియోగించుకోకూడదు.

దేవుడు మన ఆత్మీయ జీవితాన్నీ ఆశీర్వదిస్తారు. ఆయన తన ఆత్మతో మనల్ని పరిశుద్ధీకరించారు, తన వాక్యంతో మనల్ని ప్రేరేపిస్తూ మన ప్రార్థనల ద్వారా మనకు దర్శనాలను అనుగ్రహిస్తారు. అయితే, మనం వీటిని ఆశీర్వాదాలు అని అనుకోం. ఎందుకంటే, మనకు అటువంటి బోధ అందడం లేదు. నీవు ఆశీర్వాదముగా నందువు అన్నదే దేవుని ఆశీర్వాదం. నేటి క్రైస్తవ జీవితంలో మనం ఈ ఆత్మీయ ఆశీర్వాదాలు గురించి మర్చిపోతున్నాం లేక మరిచిపోయేలా చేయబడుతున్నాం. నేటి పరిస్థితుల్లో దేవుని వాక్యాన్ని సూటిగా, ఖచ్చితంగా బోధించే నాయకుల కొరత ఉంది. అందువల్లనే మన ప్రార్థన లలో స్వప్రయోజనాలను ఆశిస్తూ," దేవా! నన్ను, నా కుటుంబాన్ని, నా పిల్లల్ని ఆశీర్వదించు" అని మాత్రమే మనం ప్రార్థిస్తున్నాం. దేవుడు మనకు ఇచ్చిన ఆశీర్వాదాలు ఇతరులకు లాభం చేకూరుస్తూ, వారిని ఆదరించేలా, వారికీ ఆశీర్వాదలు చేరేలా ఉంటాయి. దేవుడు దావీదుని ఆశీర్వదించాడు, అయితే దావీదు తనకు మరింత పెద్ద ఇల్లు కావాలని ఆలోచించక, గుడారంలో ఉన్న దేవుని మందసం గురించి చింత కలిగి, దేవుడు మహిమార్థం మందిరాన్ని ఎందుకు నిర్మించకూడదు? అని ఆలోచించాడు. నెమ్మది కలిగి ఆశీర్వదించబడిన సమయంలో కూడా అతను దేవుని గూర్చిన ఆలోచనలు కలిగి ఉన్నాడు. దేవుడు మనల్ని ఆశీర్వదించినప్పుడు, అవసరతలో ఉన్న వారి గురించి కూడా మనం తప్పక ఆలోచించాలి.

క్రైస్తవ జీవితం ఎక్కువగా క్రీస్తు కేంద్రితంగానూ, స్వప్రయోజనం వైపు తక్కువ కేంద్రితంగానూ, ఇతరుల అవసరాలవైపు ఎక్కువ మొగ్గు చూపేదిగానూ ఉండాలి. అలా చేసినప్పుడు మనం గొప్ప సంతోషానందాలను పొందుతాం. దేవుడు తనని ఆశీర్వదించినప్పుడు సైతం దావీదు హృదయం దేవుని మందసం గూర్చిన భారంతో నిండి ఉంది. దేవుడు నేటికీ తన రాజ్యం గురించి ఆలోచిస్తూ, భారం కలిగిన హృదయాల కోసం వెతుకుతున్నాడు. నేటికీ దేవుని పేరు సైతం వినని ప్రజలు మన దేశంలో ఎంతో మంది ఉన్నారు. యేసుక్రీస్తు తన చిట్టచివరి ఆజ్ఞను మత్తయి 28:19 లో ఇస్తూ-" మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులుగా చేయండిలి. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్క నామములోనికి వారికి బాప్తిస్మం ఇవ్వుడి" అని అన్నారు. 18 వ వచనంలో- "పరలోకమందును భూమి యందును నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది" అని కూడా అన్నారు. దేవుడు మనల్ని ఒక సాధారణ వ్యక్తికి సేవ చేయడానికి పిలవలేదు. మనం ఈ అధికారం గురించి తప్పక అర్థం చేసుకున్న వారమై ఉండాలి. నేడు ఆత్మల రక్షణా భారం, పరిచర్యలో వేగం క్రమంగా తగ్గిపోతోంది. రోజంతట్లో దేవుని పరిచర్య జరిగే విషయాల గురించి ప్రసారం చేసే టీవీ ఛానళ్ళు ఏమైనా ఉన్నాయా? అవి వ్యక్తిగత ఆశీర్వాదం గురించి మాత్రమే ప్రచారం చేసే కార్యక్రమాలు చూపిస్తున్నాయి. క్రైస్తవ్యం ఎటువైపు వెళ్తుంది? మన సంఘాలలో ఉజ్జీవం తీసుకురావడానికి దేవుడు మనల్ని పిలిచాడు. మనం కేవలం సామాన్యమైన వ్యక్తులమే, అయితే రాజులు రాజైన ప్రభువును సేవిస్తూ సువార్త ప్రకటిస్తూ



## స్మృత్యంజలి

సహోదరి ఇవాంజెని (బేబీ) గారు 1969 నవంబర్ 11 వ తారీఖున యునైటెడ్ ఇమ్మాను-యేల్ సంఘ స్థాపక సభ్యులు శ్రీ శివలింక జార్జ్ రాయ్ – శ్రీమతి రోస్ ఎవలిన్ గార్లకు ప్రథమ సంతానంగా జన్మించారు. వీరికి బిహెచ్ఈవీలో పనిచేస్తున్న ఎన్.జె.సి. బాబు గారితో వివాహం జరిగింది. చిన్ననాటి నుండి ఎంతో ప్రార్ధనాపరురాలైన ఈమె నశించిపోయే ఆత్మల కోసం గంటలు తరబడి మోకాళ్ళపై ప్రార్థించేవారు. అంతేకాదు చిన్నపిల్లల, స్త్రీల మధ్య ఎంతో ఘనమైన పరిచర్య చేశారు. సంఘ అధ్యక్షురాలుగా ఉన్నప్పుడు సంఘము తరుపున మిషనరీలను పంపించుటకును, ప్రార్థించుటకు సంఘము తీర్మానించుటకు ఎంతో కృషి చేశారు. ఆ రోజు ప్రారంభమైన బృహత్తరమైన కార్యక్రమాలు నేటికి కొనసాగుతున్నాయి. దేవునికే మహిమ కలుగును గాక. 1998 నుండి ఎఫ్ఎంపిబితో అనుబంధాన్ని కలిగి తన ఇంటిని ఒక ప్రార్థనా కేంద్రంగా మార్చి, అనేకులను ప్రార్థనలోనికి నడిపించారు మరియు వారి వారి అవసరాలకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వీరు 1998 నుండి అనగా 26 సంవత్సరాల పాటు మనకు పిజి నాయకులుగా వ్యవహరిస్తున్నారు. దేవుడు వీరిని ఇద్దరు కుమారులతో ఆశీర్వదించారు. ఏప్రిల్ 15, 2024న వీరి అకాల మరణంతో శోకసముద్రంలో ఉన్న కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించగలరు.

**– ఆర్.జెబివి ప్రసాద్,** మిషనరీ హైదరబాద్, హెచ్‌వైడి

ప్రపంచాన్ని కంపింప చేయడానికై మనం పిలవబడ్డాం.
నేను కెంటకీ లో వేదాంత విద్య అభ్యసిస్తున్నప్పుడు, ఎప్పుడెప్పుడు ఈ కోర్సు పూర్తి చేసుకుని బయటికి వెళ్ళి, ప్రభువును సేవిస్తూ సువార్త ప్రకటిద్దామా అని ఆత్రుత కలిగి ఉండేవాణ్ణి. ప్రభువు కోసం ఆత్మలని గెలుచుకోవాలి అని బలంగా కోరుకునే వాడిని. నాకు గుర్రం అంటే ఎంతో ఇష్టం. నేను కెంటకీ లో ఎప్పుడు గుర్రాన్ని చూసినా, నన్ను నేను ఒక నల్లని గుర్రంగా ఊహించుకుంటూ, ప్రభువు కోసం దూసుకు వెళ్తూ ఏదైనా సాధించాలని అనుకుంటూ ఉండేవాడిని. అయితే నా మెడ చుట్టూ ఎప్పుడూ ఒక తాడు కట్టి ఉండడాన్ని నేను గమనించేవాడిని. నేను నా స్వప్రయత్నంతో దాన్ని తెంచుకొని పరిగెత్తాలనుకునే వాడిని. ఒక మట్టల ఆదివారం రోజు జరుగుతున్న ఆరాధనలో, దేవుడు వాక్యం ద్వారా నాతో మాట్లాడారు. ఆ వాక్యోపదేశంలో "ప్రభువు తన శిష్యులతో, గాడిద పిల్ల కట్లు తెంపుడి" అనే వాక్యం నా దృష్టిని ఆకర్షించింది, దేవుడు నాతో మాట్లాడారు– "నేను, సమయం వచ్చినప్పుడు నీ కట్లు తెంపుతాను. నిన్ను నువ్వే గొప్ప మహత్తైన గుర్రంగా ఊహించుకోవద్దు. నేను నిన్ను, ఒక సాధారణ గాడిదిగా ఉంటూ నన్ను మోసుకుంటూ వెళ్లే వాడిగా ఉండాలని కోరుకుంటున్నాను" అని ప్రభువు నాతో మాట్లాడాడు.
గాడిద పిల్ల యేసుక్రీస్తుని ఎక్కించుకుని వెళ్తూ ఉన్నప్పుడు ప్రజలు దాని ముందు బట్టల్ని పరిచారు, కొంతమంది చెట్ల కొమ్మల్ని తుంచి దాని ముందు వేశారు మరియు "హోసన్నా" అని ఎలుగెత్తి పలికారు. ప్రభువు నాతో– నన్ను తీసుకువెళ్లేందుకు మాత్రమే ప్రజలు వీధిలో ఇదంతా చేశారు, ఇది నాకోసమే కానీ నీ కోసం కాదు. నీవు కూడా ఇలాంటి గాడిద పిల్లగా ఉండాలి అని నాతో అన్నారు. నేడు అనేకమంది బోధకులు ఈ విషయాన్ని అర్థం చేసుకోక, సంఘాన్ని తప్పు త్రోవ పట్టిస్తున్నారు. యేసు ప్రభువు ఆ గాడిదపిల్ల పైనుండి దిగిపోయి వెళ్ళిన తర్వాత ఆ గాడిదకు ఎటువంటి విలువ ఉండదు. దేవుడు తనని మోసుకువెళ్లే అవకాశాన్ని, సువార్త ప్రకటించే అవకాశాన్ని మనకు అనుగ్రహించారు. దావీదు, దేవుని ముందు తనను తాను పూర్తిగా సమర్పించుకుంటూ– "దేవా, నేను ఏ పాటి వాడిని ?" అని అన్నాడు. మనం కూడా మనల్ని మనం తగ్గించుకుంటూ, ఆ గాడిదపిల్ల యేసుని ఎక్కించుకుని తిరగడానికి తనని తాను ఏవిధంగా సంపూర్ణంగా సమర్పించుకుందో, ఆ విధంగా నేను కూడా తగ్గించుకుంటాను, భారతదేశం అంతా సువార్త ప్రకటిస్తాను, అని ప్రార్థించుకోవాలి. అబ్రహాం ద్వారా ప్రజల్ని ఆశీర్వదించిన దేవుడు, మన ద్వారా మన దేశాన్ని ఆశీర్వదించాలి అనుకుంటున్నారు. కాబట్టి మనం కూడా స్వప్రయోజనం కోసం కాక దేవుని కోసం జీవించేవారుగా ఉండటానికి మనల్ని మనం ఆయన చేతికి పూర్తిగా అప్పగించుకుందాం. దేవుడు మనలో ప్రతి ఒక్కరినీ ఆశీర్వదించును గాక!

**– డాక్టర్ వి.సి.టి. ప్రభు సింగ్**
ఎస్ఏఐఏసిఎస్, బెంగళూరు

# అభినందనలు



మొట్టమొదటి మహిళా బిషప్ గా నియమితులైన ఘన రెవ వయొలెట్ నాయక్ గారికి ఎఫ్ఎంపిబి పరిచర్య శుభాకాంక్షలు తెలియజేస్తోంది. ఒడిస్సా రాష్ట్ర పూల్బని డయోసెస్ కి బిషప్ గా వైలెట్ నాయక్ గారి నియామక కార్యక్రమం మే 20వ తారీఖున న్యూఢిల్లీలోని కేథలిన్ చర్చ్ ఆఫ్ రెడెంప్షన్ నందు జరిగింది. వీరు 2001 నుండి సీఎన్ఐ, ఫూల్ బనీ చర్చి నందు ప్రెస్బైటర్ గా వ్యవహరిస్తున్నారు. వీరు, సెనేట్ ఆఫ్ శ్రీరాంపూర్ కళాశాల నుండి బీడీ విద్యను అభ్యసించారు. వీరు ఎఫ్ఎంపీబి పరిచర్య కి ఎంతో సహాయకారి మరియు శ్రేయోభిలాషి. దేవుడు వీరిని దైవ మహిమార్థ మున్ముందు పరిచర్యలో నడిపిస్తూ, బలపరుస్తూ ఎంతో శక్తివంతంగా వినియోగించుకోగలరని ప్రార్థిస్తున్నాం.

**– రెవ రాబిన్సన్ హసక్**
డివిజనల్ కార్యదర్శి, ఉత్తర, ఈశాన్య భారతదేశ మొబిలైజేషన్ విభాగం,
ఎఫ్ఎంపిబి న్యూఢిల్లీ

# తమిళనాడు రాష్ట్ర వార్షిక సదస్సు 2024



## ఏపాటి వాడను? 2 సమయూలు 7:18

"ఏ పాటి వాడను" పాట తో సేలంలోని బేతేలు ప్రాంగణం లోని ప్రశాంత ప్రకృతి వాతావరణం ప్రతిధ్వనించింది. దేవుడిచ్చిన ఈ అద్భుతమైన ప్రాంగణంలో నిర్వహించబడే రాష్ట్ర సదస్సులో పాల్గొనాలని కోరుతూ, దేవుని పిల్లలు రైళ్ళు, బస్సులు, ప్రత్యేక వాహనాలు, తమ స్వంత వాహనాలలో- వ్యక్తులుగా కుటుంబాలుగా మే 15వ తారీఖున బేతేలుకు బయల్దేరారు. వీరందరినీ చెన్నైలోని రెడ్ హిల్స్ ప్రాంత నాయకులు వాలంటీర్లు ఎంతో హృదయపూర్వకంగా ఆహ్వానించి వారి రిజిస్ట్రేషన్లు వసతి ఏర్పాట్లు ఎంతో చక్కగా చేశారు. బేతేలు ప్రాంతమంతా నిండిన బైబిల్ వాక్యాలు ఆహుతుల హృదయాలకు హత్తుకున్నాయి. మన మిషనరీ, కళాకారుడు శ్రీ వై నవనీధర్ అన్న గారు స్వహస్తాలతో,నేత్రుత్వం వ్రాసిన చిత్రాలు- వాక్యాలు, సాంస్కృతిక నేపథ్యంతో వివిధ ప్రజాబృందాలకు సంబంధించిన చిత్రాలు, మిషనరీల జీవిత గాధా చిత్రాలు ప్రధాన హాలు లో అమర్చుగా అవి ఆహుతులందరికీ అనేక సవాళ్లు విసిరాయి.

మే 16న జరిగిన తమిళనాడు రాష్ట్ర వార్షిక సదస్సు కార్యక్రమాన్ని ప్రార్థనతో ప్రారంభించగా, మధురై సంగీత బృందం వారు శ్రీ ఇడిఏ జాన్ ధనరాజ్ గారు, శ్రీ హెన్రి బసింగర్ గార్ల నాయకత్వంలో చేసిన మధుర గీతాలాపన ఆహుతులందరినీ అలరించింది. విచ్చేసిన వారందరూ వారితో కలిసి ఆ పాటను పాడారు. ఎఫ్ఎంపిబి ఉపాధ్యక్షులైన శ్రీ ఎస్ జేమ్స్ ధర్మబాలన్ గారు, సీఎన్ఐ గుజరాత్ డయోసెస్ బిషప్ గారైన ఘన రెవ సిల్వాన్స్ క్రిస్టియన్స్ గారి ని మరియు ప్రత్యేక వర్తమానికులను, బేతేలు డైరెక్టర్ మరి యు కార్యనిర్వాహక బృందం వారినీ హృదయపూర్వకంగా ఆహ్వానించారు. మన ప్రధాన కార్యదర్శి రెవ. ఎస్ జాన్ బెర్లిన్ గారు, గుజరాత్ బిషప్ గారిని అందరికీ పరిచయం చేశారు. ఆ తర్వాత బిషప్ గారు వార్షిక సదస్సుకై ప్రార్థించి సదస్సు ని ప్రారంభించండి అనడంతో వార్షికోత్సవం ఎంతో ఘనంగా ప్రారంభమైంది . రెవ ఎస్ రవికుమార్ గారు ఎంతో అద్భుతంగా ఈ వార్షిక సదస్సు శీర్షికయైన "నేను ఏ పాటి వాడిని?" 2 సమూయేలు 7:18 అంశాన్ని ఎంతో అద్భుతంగా పరిచయం చేసి, దానిని మట్టి పూలకుండీతో పోలుస్తూ ఎంతో అద్భుతంగా వాక్యోపదేశం చేశారు. బేతేలు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారైన శ్రీ ఎల్ ఎబినేజర్ గారు ఆహుతులందరికీ హార్థిక సుస్వాగత వచనాలు పలికారు. ఈ రాష్ట్ర సదస్సు థీమ్ కి సంబంధించిన పాటల పెన్ డ్రైవ్ ని సమాచార విభాగ కార్యదర్శి శ్రీమతి మెర్సీ సెల్విన్ గారు అందరికీ పరిచయం చేయగా, అధ్యక్షులైన శ్రీ రెజినల్డ్ గారు దాన్ని దైవ మహిమార్థం ప్రతిష్టించి మొదటి కాపీని గుజరాత్ డయోసిస్ బిషప్ గారికి అందజేశారు. ఎఫ్ఎంపిబి లో పరిచర్య చేసి పదవీ విరమణ చేసిన మిషనరీలను తగిన బహుమతులతో సత్కరించి సన్మానించడం జరిగింది. మంచి



పోరాటం పోరాడి పరలోకాన్ని చేరుకున్న మిషనరీలందరినీ జ్ఞాపకం చేసుకుని వారి కుటుంబాల కోసం ప్రార్థించడం జరిగింది. జార్ఖండ్ నుండి వచ్చిన సంతాళ్ విశ్వాసులు, పంజాబ్ నుండి వచ్చిన సిక్కు విశ్వాసులు, మహారాష్ట్రలోని ఆళ్లపల్లి హాస్టల్ నుండి వచ్చిన యవ్వనస్థులు, హిమాచల్ నుంచి వచ్చిన మన మిషనరీ కుటుంబం, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఉంటూ జైలు పాలైన మన మిషనరీ కుటుంబం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మన ఫీల్డు మిషనరీలు, విశ్వాసుల కవాతు మరియు వారి ధరించిన ఆయా సాంప్రదాయ దుస్తులూ 3,159 మంది ఉన్న ఆ మీటింగ్ హాల్లో ఉన్న అందరి కరతాళ ధ్వనుల మధ్య అద్భుత దృశ్యంగా నిలిచిపోయింది.

ప్రారంభ దినోత్సవం నాటి మొట్టమొదటి ఉపన్యాసాన్ని డాక్టర్ వి సిటి ప్రభుదాస్ గారు అందిస్తూ, సుసంపూర్ణంగా ఉన్న పరిస్థితుల్లో దేవుని కోసం ఏదైనా చేయాలనే కోరిక కలిగి ఉండి, తన రాజ్యంలోని ప్రజలు కూడా దేవుని కోసం ఎదైనా చేయాలనీ ఉద్దేశించాడు దావీదు, అని వర్తమానం అందించారు. మధ్యాహ్న భోజనం తర్వాత యవ్వనస్థులు ,కిశోర ప్రాయులు, చిన్నారుల కోసం వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సదస్సుకు 517 మంది యవ్వనస్థులు, 708 మంది కిశోరప్రాయులు హాజరయ్యారు. సంతాళ్ విశ్వాసుల సాంస్కృతిక నృత్యాలు, వారి సాక్ష్యాలు హాజరైన 1569 మందిని వయోజనులను అలరించాయి. సాయంకాల సంధ్యా కూడికలో, మన ఆళ్లపల్లి హాస్టల్ లో ఉంటున్న విశ్వాసుల పిల్లల సాక్ష్యాలు దేవుని మహిమపరిచాయి. నవనీధర్ అన్నన్ గారు, లైట్ అండ్ సౌండ్ కార్యక్రమం ద్వారా మన మిషనరీల జీవితాలను, వారి ఎదుర్కొంటున్న సవాళ్లను వారిని నిబద్ధతను అందరికీ హృద్యంగా చూపించారు. ప్రతి ప్రార్థనా కూడిక చివరిలో శ్రీ ఏపీ కనగరాజు గారి బృంద సలహా సంప్రదింపుల తర్వాత దిద్దుబాటుకై ఆల్టర్ కాల్ ఇవ్వబడింది. క్రీస్తును అంగీకరించిన వారికి సలహాలు సూచనలు ఇవ్వబడ్డాయి.

సదస్సు రెండో రోజైన మే 17న ఉపవాస ప్రార్థనా కూడికను కలిగి ఉన్నాం. సదస్సుకు విచ్చేసిన వారందరూ ఉపవసించి దేశం కోసం, మన పరిచర్య కోసం కన్నీళ్లు విడుస్తూ ప్రార్థన చేశారు. సంతాళ్, సిక్కు విశ్వాసుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, వారి పరిచర్యా సాక్ష్యాలు అందరినీ ప్రోత్సహించాయి. హిమాచల్ పరిచర్యలో మన వాళ్లు ఎదుర్కొంటున్న సవాళ్లు ఈ ప్రార్థనలో పాల్గొన్న వారందరికీ మరింత భారాన్ని ఇచ్చాయి. ఉత్తరప్రదేశ్ లో



జైలుకు వెళ్లిన మన మిషనరీ తన సాక్ష్యాన్ని పంచుకోగా అంతరి హృదయాలూ కన్నీళ్ళతో నిండిపోయాయి. డాక్టర్ విసిటి ప్రభు సింగ్ గారి సాయంకాల వర్తమానం అనేకమంది తమని తాము దైవపరిచారులుగా సమర్పించుకోవడానికి ప్రేరణగా నిలిచింది.

మూడో రోజైన మే 18న రెవ పాల్ సాల్మన్ గారు, యాక్షన్ అవర్ లో ఇచ్చిన సందేశం అనేకమంది తమను తాము ప్రభువుకు సమర్పించుకోవడానికి సహకారమైంది. ఆ తర్వాత ఆహుతులు అందరిని జిల్లాల వారీగా విభజించి 2024 -25 ఆర్థిక సంవత్సర ప్రణాళికను చర్చించడం జరిగింది. నాయకలు ఆయా ప్రాంతాల సహకారులతో జరిపిన ఈ చర్చ ఎంతో చక్కగా జరిగింది.

ఆ రోజు మధ్యాహ్నం మన సిబ్బంది, యవ్వన విభాగాలకు చెందిన సిబ్బంది, వాలంటీర్లు మన సంస్థలో జరుగుతున్న వివిధ అంశాల గురించి తమ అనుభవాలను, సంస్థగా మనం పూర్తి చేయాల్సిన వివిధ అంశాలను అందరితో పంచుకోగా, అవి ఆహుతులందరినీ ఆలోచింపజేశాయి. కొత్తగా పెళ్లైన వారికి ఈ సంవత్సరం ప్రత్యేక కూడిక నిర్వహించబడింది. రెవ ఎస్ ఇమ్మానుయేల్ రంజిత్ సింగ్, శ్రీమతి వాసంతి ఇమాన్యుల్ గార్లు ఎంతో విలువైన, ఎంతో అద్భుతమైన ప్రజెంటేషన్ ఇవ్వగా అవి ఈ సదస్సుకు విచ్చేసిన దంపతులకు, కొత్తగా పెళ్లైన వారికి ఎంతో ఉపయోగపడ్డాయి. పచ్చికబయలులో ఆ సాయంకాల సమయంలో చేరిన వారందరికీ మన ప్రధాన కార్యదర్శి గారైన జాన్ బెల్లిన్ గారు లోతైన వాక్యోపదేశాన్ని పరిశుద్ధాత్మ సహాయంతో అందించారు. ఎంతోమంది కన్నీళ్లతో తమ జీవితాలను దేవునికి తిరిగి సమర్పించుకున్నారు.

సదస్సు చివరి దినమైన మే 19, ఉదయం 4:30 కి పరిశుద్ధ ఆరాధనతో ప్రారంభమైంది. ఎంతో మంది గొప్ప ఆశతో దేవుని సన్నిధిలో వేచి ఉండగా, మన అధ్యక్షులైన శ్రీ రెజినాల్డ్ గారు లోతైన, బలమైన వాక్యాన్ని అందించారు. దీని తర్వాత

9 గంటలకు స్కాన్ సెషన్ ప్రారంభించబడింది. అందులో రెవ డానియల్ థామస్ గారు వాక్యాన్ని అందించిగా ,బరువైన హృదయాలతో ఈ సెషన్ ముగిసింది, మధ్యాహ్న భోజనం ప్రారంభమైంది.

ఈ సదస్సుకు హాజరైన యవ్వనస్థులు, కిశోరప్రాయులు, పిల్లలు వేర్వేరు ప్రార్థనా స్టేషన్లని నిర్వహిస్తూ భారంగా ప్రార్థించారు. 45 మంది చిన్నారులు రెండు పూటలా భోజనాన్ని నిరాకరిస్తూ ప్రార్థించడం ఈ సదస్సులో తీవ్ర జ్ఞాపకంగా మిగిలిపోతుంది. యవ్వనస్థుల కూడికలో 106 మంది యేసుక్రీస్తుని తమ సొంత రక్షకుని అంగీకరించారు. అందులో 61 మంది సంపూర్ణ కాల పరిచర్యకు తమను తాను సమర్పించుకున్నారు. ఈ సదస్సు ద్వారా 128 కొత్త యవ్వనస్థుల బృందాలు ఏర్పడ్డాయి. 46 మంది కిషోరప్రాయలు తమను తాము సంపూర్ణ పరిచర్య కై సమర్పించుకోగా, 93 యవ్వన ప్రార్థనా బృందం ఏర్పడ్డాయి. ఈ సదస్సుకు 7,855 రూపాయల విరాళాలు అందాయి. చిన్నారుల ప్రార్థనా కూడికలో 93 మంది మొట్టమొదటిసారిగా యేసుక్రీస్తుని తమ సొంత రక్షకునిగా అంగీకరించారు. వీరి కి అదనంగా 124 మంది చిన్నారులు దేశం కోసం, మన మిషనరీల కోసం ప్రార్థించాలని ప్రతిజ్ఞ బూనగా ,అందులో 6గురు సంపూర్ణ కాల పరిచర్య కు సమర్పించుకున్నారు. ఈ చిన్నారులకు, తల్లిదండ్రులకు ప్రత్యేకమైన సూచనలు సలహాలు అందించబడ్డాయి. ఈ సంవత్సరం, 15 మంది చిన్నారులు డబ్బులతో నిండిన హుండీలను తీసుకుని రాగా, 18 నూతన హుండీలు ఇవ్వబడ్డాయి.

ఈ రాష్ట్ర సదస్సు విజయవంతంగా నిర్వహించబడడానికి క్యాంప్ కన్వీనర్గా శ్రీ పి దేవరాజు గారు, కోఆర్డినేటర్ గా ప్రొఫెసర్ జయ. అరుళ్ రాజ్ డానియల్ గారు, క్యాంపు కోశాధికారిగా శ్రీ ఎం ప్రిన్స్ ముత్తు రాజు గారు, జాయింట్ కోశాధికారిగా శ్రీ ఎడిసన్ రత్నం గారు మరియు శ్రీ డి అల్లెన్ గారు, శ్రీ.ఎస్ ధన సింగ్ గారు మరియు వాలంటీర్లు అవిశ్రాంతికరంగా పని చేశారు. వారందరి శ్రమని అభినందిస్తూ మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అలాగే షోలింగన్నల్లూరు జిల్లా నాయకులైన శ్రీ. ఏలియా ఈనక్ గారు, శ్రీ.జె. అబ్రహం గారు, శ్రీ పాన్ రాజు గారు, వారి బృంద వాలంటీర్లు కూడా ఆహార సదుపాయాలు అందించే విషయంలో అద్భుతమైన కృషి చేశారు. అలాగే ఈ సదస్సుకు హాజరైన సంపూర్ణ కాల పరిచారకులు, మిషనరీలు, గౌరవ మొబిలైజేషన్ కార్యదర్శులు, ప్రార్థనా బృంద నాయకులు, స్కాన్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ క్యాంపు అందరికీ ఆశీర్వాదకరమగునట్లు కృషి చేసిన బేతేలు మేనేజ్మెంట్ వారికి మా ధన్యవాదాలు. దేవుని నామానికి మహిమ కలుగును.

**– రెవ. యస్. .డానియేల్ థామస్,**

తమిళనాడు పాండిచ్చేరి మొబిలైజేషన్ కార్యదర్శి.

# మిషనరీ ప్రతిష్టాపన



2024 జూన్ 9వ తారీఖున కేరళలోని పాలక్కాడ్ లో మన మిషనరీల ప్రతిష్టాపనా కార్యక్రమం జరిగింది. మన మిషనరీకి శ్రీ సునీల్ గారి కుటుంబం దాతృత్వం వహిస్తున్నారు.ఈ కుటుంబ ప్రార్థనలు, ఇతర సహాయకుల సహకారాలను బట్టి దేవుని స్తుతిస్తున్నాం. ఈ ప్రతిష్టాపనా కార్యక్రమానికి రెవ. వినోద్ అల్లెన్ గారు, మ్యాథ్యూ జార్జి గారు, రెవ డెన్నిస్ గారు, రెవరెండ్ షిబు గార్లు హాజరయ్యారు వారందరూ మన మిషనరీని ఆశీర్వదించి, దైవమహిమార్థం సేవకు ప్రతిష్టించారు. ఈ ఆరాధనా కూడికని పాస్టర్ కృష్ణ కుమార్ గారు నడిపించగా, మన మిషనరీ తన పరిచర్యా అనుభవాలను పంచుకుంటూ మణిపూర్ కోసం ప్రార్థించమని విజ్ఞప్తి చేశాడు. మావేలికర నుండి వచ్చిన రెవరెండ్ స్టాన్లీ జార్జ్ గారు తన వర్తమానాన్ని ఇచ్చి కూడికను ముగించగా, పాలక్కాడ్ గౌరవ కార్యదర్శి శ్రీ పి పి చెరియన్ గారు వందన సమర్పణ చేశారు.

– రెవ. గోల్డెన్ ఇన్బరాజ్, మొబిలైజేషన్ కార్యదర్శి కాలికట్

## మునికోలలకు ఎదురుతన్నుట కష్టం

కర్ణాటక రాష్ట్ర హుబ్లీ జిల్లా ఉప్లదాని గ్రామ అధికారులు ఆ గ్రామంలో క్రిస్మస్ కార్యక్రమ నిర్వహణను నిషేధించారు. అయితే, మన విశ్వాసులు ఎడతెగక ప్రార్థిస్తూ దేవుడే తమ పక్షాన యుద్ధం చేస్తాడనే గొప్ప విశ్వాసంతో తమ క్రిస్మస్ కార్యక్రమ నిర్వహణా పనులు చేసుకోసాగారు. వీరికి చేదోడు వాదోడుగా ఉండటానికి చుట్టుపక్కల గ్రామాల విశ్వాసులు కూడా వచ్చారు. ఆ రోజు ఈ కార్యక్రమాన్ని చూడడానికి ఆ గ్రామ పెద్దలు, చిన్నలూ చేరి వచ్చారు. కార్యక్రమం కొనసాగుతూ ఉండగా, అక్కడి సమీపంలోని దేవస్థానం మైక్ నుండి ఆ గ్రామ పెద్ద క్రిస్మస్ కార్యక్రమాన్ని తక్షణమే ఆపివేయాలనీ, అక్కడి ప్రజలందరూ దేవాలయం ఎదుట హాజరుకావాలనీ ఆదేశించాడు. అయితే మన విశ్వాసుల అవేవీ పట్టించుకోకుండా తమ కార్యక్రమాన్ని కొనసాగించి విజయవంతంగా ముగించారు. ఆ తర్వాత రోజు ఆ గ్రామ పెద్ద భార్యకు దురాత్మ పట్టడంతో ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్లారు. గ్రామమంతా దైవభీతితో నిండిపోయింది. ప్రస్తుతం ఆ గ్రామంలో మన కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలూ ఏర్పడం లేదు, గ్రామంలో శాంతి కొనసాగుతోంది.

## FINANCE DEPARTMENT




**FMPB Bank Account details for sending the offering through online transaction**

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

**ICICI** - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

**SBI** - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

**Indian Bank** - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Venkatapuram

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## BARCODE

**facilities to send your offertory**

**Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.**

# Fallen Corn of Wheat!



## రెవ రాంసింగ్ భాయ్ వసావా

(1957 - 2024)

రెవ రాంసింగ్ భాయ్ వసావా గారు 1957 జూన్ 16వ తారీఖున గుజరాత్ రాష్ట్ర బారూచ్ జిల్లా, వాలియా తాలూకా లోని సమర్పాద గ్రామంలో జన్మించారు. ఆయన, తనకు నాలుగు సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడే తన తల్లిదండ్రులను కోల్పోయారు. సెయింట్ గ్జేవియర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సమయంలో ఆయన యేసుక్రీస్తు గురించి కొద్దిగా తెలుసుకున్నారు. కళాశాలకు వెళ్లే పరిస్థితులు, అవకాశాలు లేకపోవడంతో ఆయన తన గ్రామంలోనే వ్యవసాయ పనులు చేసేవారు.

1980 లో సమర్పాద గ్రామంలో ఎఫ్.ఎం.పి.బి వారి ద్వారా సువార్త ప్రకటింపబడుతున్నప్పుడు అప్పటికే నిరాశ నిస్పృహలతో ఉన్న రాంసింగ్ యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు. 12వ తరగతి విద్య పూర్తి చేసుకున్న తర్వాత ఆయనకు రైటర్ గా ప్రభుత్వ ఉద్యోగం లభించింది. అయితే ఆయన దాన్ని తృణీకరించి, 1981 లో పథనిర్దేశక మిషనరీలైన రెవ. జాన్ పాల్ ధనా సింగ్ గారు, రెవ. నేసమొణి గార్లతో కలిసి పలు గ్రామాలు తిరుగుతూ సువార్త ప్రచురించే వాలంటీర్ బాధ్యతలు స్వీకరించారు.

1982 నుండి 1989 వరకు ఆయన గుజరాత్ రాష్ట్ర -చక్ర, దేదీయాపదా లలో స్థానిక సువార్తికునిగా పరిచర్య చేశారు. 1986 జనవరి 28వ తారీఖున ఆయన ఊర్మిల బెన్ ను వివాహం చేసుకున్నారు. దేవుడు ఆ దంపతుల ను ఆశీర్వదించి - ప్రీతి, ప్రగతి, శారా, రింగో అనే నలుగురు కుమార్తెలను, ఆశిష్ జాన్ అనే కుమారుడిని అనుగ్రహించారు. 1989లో సంపూర్ణ కాల మిషనరీయైన ఆయన యవత్మాల్ లో ఒక సంవత్సరం మిషనరీ శిక్షణ తీసుకున్నారు ఆ తరువాత ఆయన 1993 నుండి 94 వరకు బీహార్ రాష్ట్ర గోపాల్ గంజ్ లోనూ, 1995 నుండి 1999 వరకు మహారాష్ట్ర లోని ధడ్ గావ్ లోనూ పరిచర్య చేశారు. 1999 తర్వాత ఆయన గుజరాత్ రాష్ట్ర- సేలంబ, మోసాలి, వాలియా, కరోత్ కోసంబాలలో తన పరిచర్యను కొనసాగించారు. రెవ.రాంసింగ్ గారు ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ, తాను పరిచర్య చేసిన అన్ని మిషన్ క్షేత్రాలలోనూ ఆరాధన బృందాలను ఏర్పాటు చేశారు. 2022 జూన్ 30వ తారీఖున పదవీ విరమణ చేసేవరకూ ఆయన ఎంతో అవిశ్రాంతి కరంగా దైవ పరిచర్య చేశారు. 2024 జూన్ 8వ తారీఖున గుండెపోటు రావడంతో ఆయన పరలోక రాజ్యాన్ని ప్రవేశించారు. ఆయన భార్య, పిల్లల ఆదరణ కొరకు దయతో ప్రార్థించండి .

రెవ రాంసింగ్ గారి గురించిన సాక్ష్యాలు: రెవ నేసమొణి మరియు వసావె బైబిల్ అనువాదకులైన రెవ ఎస్ రాజేంద్రన్ గార్లు రాంసింగ్ గారు ఎంతో దృఢ చిత్తం, భయభక్తులతో పరిచర్య చేశారని సాక్ష్యమిచ్చారు. ఏమాత్రం రవాణా సదుపాయాలు లేని ప్రాంతాల్లో కూడా రాంసింగ్ గారు ఎంతో కఠోర శ్రమతో కాలినడకన మరియు సైకిల్ పై వెళుతూ వసావె ప్రజలకు సువార్త అందిస్తూ, వసావె ప్రజా సమూహాల్ని దేవుని వైపు నడిపించారు. యవ్వన పరిచారకుడిగా ఉన్నప్పుడు కూడా ఆయన తన సీనియర్ మిషనరీల గద్దింపులను, సలహాలను సాదరంగా స్వీకరిస్తూ తనను తాను సరిచేసుకునేవారు. ఆయన తన పరిచర్యలో ఎదుర్కొన్న అనేక సవాళ్లను ప్రార్థన, విశ్వాసాలతో ఎదుర్కొంటూ, ఉత్సాహంగా పరిచర్య చేస్తూ, తన తోటి పరిచారకులను కూడా పరిచర్యలో ప్రోత్సహిస్తూ ఉండేవారు. పరిచర్యా అవసరాల నిమిత్తం వివిధ జిల్లాలకు రాష్ట్రాలకు బదిలీపై వెళ్ళమన్నప్పుడు సైతం, ఆయన దేవుని చిత్తానికి లోబడి విధేయత చూపుతూ, ఎంతో సంతోషంగా అక్కడికి వెళ్లి పరిచర్య చేసేవారు.

**కూర్పు: శ్రీమతి జయ సౌందరి జెబరాజ్,**
సమాచార విభాగం



# MISSION'24 REPORT

## వార్షిక మిషనరీ క్యాంపు విశాఖ, ఆంధ్రప్రదేశ్





విశాఖపట్నం సభ్యులకై, 2024 మే 17 నుండి 19 వరకు వార్షిక మిషనరీ శిబిరాన్ని విశాఖపట్టణానికి 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న అరకు వ్యాలీలోని సెయింట్ జోసెఫ్ బాలుర హాస్టల్ లో కలిగి ఉండటానికి దేవుడు కృప చూపినందుకు ఆయనకి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాం. మిషనరీ దర్శనాన్ని మరింత లోతుగా అవలోకనం చేసుకోవడానికి మరియు ఆత్మీయ పునరుత్తేజం చెందటానికై దేవుడు ఇచ్చిన సమయాన్ని బట్టి దేవునికి వందనాలు చెల్లిస్తున్నాం. ఈ కార్యక్రమానికి- 38 యవ్వనస్థులు, 23 మంది చిన్నారులు, 89 మంది వయోజనులు, మొత్తంగా 150 మంది హాజరయ్యారు. ఈ క్యాంపుకు హాజరైన చిన్నారులకు, యవ్వనస్థులకు, పెద్దలకు ఏకకాలంలో మూడు వేర్వేరు కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.





యవ్వనస్థులకు పెద్దలకు నిర్వహించిన కార్యక్రమాలకు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న శ్రీ మనోహ గారు, ఏపి-ఇఇఎఫ్ కి చెందిన పాస్టర్ సుకుమార్ గారు, ఎఫ్ఎంపిబి కి చెందిన కే ప్రశాంత కుమార్ గారు, ఆర్ జె బి వి ప్రసాద్ గారు, ఆంధ్రప్రదేశ్ తెలంగాణల ప్రాదేశిక కార్యదర్శి గారైన శ్రీమతి జెసింతా ప్రసాద్ గారు, ఎఫ్ఎంపిబి మిషనరీల కుటుంబాలు, సహో. కొంకా గిరిబాబు, సహో. దానియేల్ విజయ రాజు గార్లు రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించారు. చిన్నారులకు నిర్వహించిన కార్యక్రమాలకు - శ్రీ జోనతన్, శ్రీమతి మెర్సీ మరియు చైల్డ్ ఇవాంజెలిజం ఫెలోషిప్ వారి బృందం రిసోర్స్ పర్సన్ లగా వ్యవహరించారు. నిర్వహించిన కార్యక్రమాలన్నీ దేవుని మహిమపరుస్తూ ప్రభావవంతంగా నిర్వహించబడ్డాయి. మన ఎఫ్ఎంపిబి యవ్వన విభాగ నాయకులైన శ్రీ జాన్ జాకబ్ గారు, శ్రీ వన్య గారు మరియు వారి బృందం యవ్వనస్థుల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఎఫ్ఎంపిబి స్థానిక నాయకులు ఎఫ్ఎంపిబి యూత్ కోర్ బృంద సభ్యుల శ్రమ ఎంతో అభినందనీయం. దేవునికి స్తోత్రం.

హాజరైన వారందరికీ ఈ శిబిరం ఆశీర్వాదకరంగా చేసిన సర్వశక్తిమంతుడైన దేవునికే మహిమ, ఘనత ఆపాదిస్తున్నాం.

– **శాంతి రమ్యరాజు**, ఎఫ్ఎంపిబి విశాఖపట్నం






## శ్రీమతి జయశీలి దేవదాస్

శ్రీమతి జయశీలి ఇశ్రాయేల్ ఎంతో నిబద్ధతతో భయభక్తులతో గుజరాత్ రాష్ట్ర కుక్నా ప్రజా సమూహం మధ్య పరిచర్య చేశారు. సహోదరి జయశీలి 1957 జూన్ 23 వ తారీఖున శ్రీమతి సుందరి – శ్రీ వేదముత్తు లకు జన్మించారు. నలుగురు పిల్లల తండ్రియైన శ్రీ వేదముత్తు గారు దక్షిణ తమిళనాడు, తిరునల్వేలి జిల్లాలోని మన్నార్కాడు గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ ఉండేవారు. కుమారి జయశీలి గారు చిన్ననాటి నుండే తల్లిదండ్రులకు, దేవునికి అనుకూలమైన జీవితాన్ని జీవించేవారు. పాఠశాలలో చదువుతున్నప్పుడు సైతం ఆమె తన తోటి విద్యార్థులకు యేసుక్రీస్తు ప్రేమ గురించి తెలియజేస్తూ ఉండేవారు. 11వ తరగతి చదువుతున్నప్పుడు ఆమె యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు. సువార్తీకరణ యొక్క ప్రాధాన్యాన్ని గుర్తించిన ఆమె, తన జీవితాన్ని సువార్తికరణకు అంకితం చేశారు. పాఠశాల విద్య పూర్తైన తర్వాత ఆమె, టైపింగ్ నేర్చుకుని 1977లో సంపూర్ణ కాల మిషనరీగా ఎఫ్ఎంపిబిలో చేరారు. మిషనరీ ప్రాథమిక శిక్షణార్థం ఆమెను ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అలహాబాద్ కు పంపడం జరిగింది. 1977 మే 27వ తారీఖున ఆమె శ్రీ. ఇశ్రాయేల్ దేవదాస్ గారిని వివాహం చేసుకుని గుజరాత్ రాష్ట్ర ధంగ్స్ జిల్లాలోని పీపల్ వాడ గ్రామ పరిసరాలలో నివసించే కుక్నా ప్రజా సమూహాల మధ్య పరిచర్యకై కుటుంబంగా తరలి వెళ్లారు. ఆ సమయంలో ఆ ప్రాంతం ఎంతో అందమైన, రంగురంగుల వెదురుతో చేసిన ఇళ్లతోనూ, భీకరమైన పులులు వంటి క్రూర మృగాలతోనూ అలరారుతూ ఉండేది. అక్కడ కరెంటు, రహదారులు, వైద్య సదుపాయాల లేమి తీవ్రంగా ఉండేది.

శ్రీమతి జయశీలి గారు, తాంత్రికలు గ్రామ పెద్దల నియంత్రణలో ఉండే ఆ మారుమూల, ప్రాచీన గ్రామాలలో తన భర్తతో కలిసి సువార్తీకరణను ప్రారంభించారు. ఆమె ఎడతెగని ప్రార్థనలు, పరిశుద్ధాత్మ దేవుని ఆశ్చర్య కార్యాల కారణంగా పెద్ద సంఖ్యలో ప్రజలు యేసుక్రీస్తును అంగీకరించడం ప్రారంభించారు. ఈరోజు శ్రీమతి జయశీలి, రెవ ఇశ్రాయేల్ దేవదాస్ గార్లు వేసిన పునాదులపైనే 45 వేల మందికి పైగి కుక్నా ప్రజా సమూహం యేసుక్రీస్తుని రక్షకునిగా అంగీకరించి ఆరాధిస్తున్నారు. 1989లో, వారు పూణేలో ఉన్న యుబిఎస్ కాలేజ్ ఆఫ్ థియాలజీలో చేరి వేదాంత విద్య అభ్యసించారు. ఆ తర్వాత వారు పీపల్ వాడ కు తిరిగి వచ్చి, అక్కడ నాయకత్వ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. కొంత కాలం ఝాన్సీలోని జాతీయ మిషనరీల శిక్షణా కేంద్ర నాయకత్వ బాధ్యతలను కూడా నిర్వహించారు. ఆ తర్వాత వారు తిరిగి గుజరాత్ లో ఉన్న పీపల్ వాడ కు తిరిగి వచ్చి తమ పరిచర్యని కొనసాగించారు. సహోదరి జయశీలి, తన భర్త ఏ మిషనరీ యాత్రకు వెళ్లినా ఆమె కూడా ఆయనతో తప్పనిసరిగా కలిసి వెళ్ళడాన్ని అలవాటుగా మార్చుకున్నారు. ఆమె ఆయా ప్రాంతాలలో ఉన్న మహిళలను ఒంటరిగా కలిసి, వారి సమస్యలు విని, వారి సమస్యలకై వారితో కలిసి ప్రార్థించేవారు. అలాగే శ్రీమతి జయశీలి గారు శిక్షణా కేంద్రానికి వచ్చిన ప్రతీ ఒక్కరిని ఎంతో హృదయపూర్వక ఆదరంగా స్వాగతించేవారు.

2022లో పదవీ విరమణ చేసే వరకూ ఆమె ఫీల్డు ఆఫీసులోనే పనిచేశారు. తన కుమార్తెతో కలిసి జీవించే ఆమె, 2024 జూన్ 11వ తారీఖున అనారోగ్యం కారణంగా పరలోక పిలుపు అందుకున్నారు. దేవుడు ఈ మిషనరీ కుటుంబాన్ని గ్రేస్, గ్లోరీ అనే ఇద్దరు కుమార్తెలతో మరియు జేమ్స్, నోవా అనే ఇద్దరు కుమారులతో ఆశీర్వదించారు. వీరందరూ వివాహాలు చేసుకుని దేవునికి సాక్షులుగా జీవిస్తున్నా ఉన్నారు. దేవుని భయభక్తులతో, ఎంతో అద్భుతమైన జీవితాన్ని జీవించిన శ్రీమతి జయశీలి గారి కుటుంబ ఆదరణ కొరకు, వారి పిల్లలు, మనుమ సంతానం కొరకు దయతో ప్రార్థించగలరు.

కూర్పు: రెవ డి. అబ్రహాం,
సమాచార విభాగం



# డోల్యంబర్ సంఘ చరిత్ర

నైరుతి రీజియన్ 2,
పశ్చిమ జోను, గుజరాత్


రచయిత:

**రెవ. ఎల్ మాసిలామణి**


**సాధారణ సమాచారం:** డోల్యంబర్ అనే ఈ మధ్యస్థ గ్రామం, గుజరాత్ రాష్ట్ర ధంగ్స్ జిల్లా సుబిర్ తాలూకాలో ఉంది. ఈ గ్రామం మాల్గా పంచాయతీ కిందికి వస్తుంది . జిల్లాఉప కేంద్రమైన అహ్వా ఈ గ్రామానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది అలాగే జిల్లా కేంద్రమ్కైన అహ్వా కూడా ఈ గ్రామానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**ప్రారంభ పరిచర్య:** 1981 మే 8వ తారీఖున ఎల్. మాసిలామణి గారు, ఆయన భార్య శ్రీమతి వనమతి గారు, వారి 2 సంవత్సరాల 8 నెలల మొదటి కుమారుడు ఎం జాన్ కింగ్స్లే లు అహ్వాకి వచ్చి, ఇక్కడి పీపల్దహద్ గ్రామంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఈ ఫీల్డుని ప్రారంభించారు. ఇక్కడ సువార్త పరిచర్య చేస్తున్న సమయంలో, ఇక్కడికి దగ్గర్లోని జున్నేర్ గ్రామంలో సువార్తకు ఎక్కువ మంది ఆకర్షించబడుతున్నారని గ్రహించి, వారు 1981 నవంబర్ 30న జున్నేర్ గ్రామాన్ని చేరుకున్నారు. మొదట్లో పీపల్దహాద్ గా పిలవబడిన అహ్వా ఫీల్డ్ కు శ్రీ సంపత్ భాయ్ గారిని సువార్తికునిగా నియమించడం జరిగింది. ఆయన 1982 మే 3వ తారీఖున ఇక్కడికి చేరుకున్నారు. అస్వస్థతతో ఉన్న అనేకులు జున్నేర్ గ్రామానికి వచ్చి, మిషనరీలు సువార్తికులు ద్వారా ప్రార్థింపచేసుకుని స్వస్థతలు పొందేవారు.

**డోల్యంబర్ గ్రామ మొట్టమొదటి విశ్వాసి:** మనుభాయ్ భావ్లుభాయ్ ఉమర్యాల అనే డోల్యంబర్ గ్రామస్తుడు, తీవ్ర అనారోగ్యంతో స్వస్థత కొరకై నిరీక్షిస్తూ ఉండేవాడు. అతని సాక్ష్యం: నా పేరు మనోభాయ్ భావ్లు భాయ్. నేను డోల్యంబర్ గ్రామస్తుడిని. నేను ఛాతిలో, గొంతులో నొప్పితో మరియు మంటలతో బాధపడుతూ ఉండేవాడిని. నన్ను బర్డోలి పట్టణంలో ఉన్న ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ



నా ఆరోగ్యం బాగుపడలేదు. ఆ తర్వాత నేను మహెూవా పట్టణంలో ఉన్న ముస్లింల దర్గా (ముస్లింల పరిశుద్ధుల సమాధులు ఉండే చోటు) లో కొంతకాలం ఉంచబడ్డాను. ఆ తర్వాత అంబాల పట్టణంలో ఉన్న మరొక దర్గాలో 52 రోజులు పాటు ఉన్నాను. ఆ తర్వాత నేను మా సాంప్రదాయక పూజలు ఆచరిస్తూ పితృదేవతలకు భగత్ ల ద్వారా పూజలు చేయించాను మరియు ఆత్మలను శాంతింపచేయడం కోసం కోళ్ళు, మేకలు మొదలైన వాటిని బలి ఇచ్చాను. ఇలా చేస్తూ కొన్ని వేల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ నాకు స్వస్థత కలగలేదు. ఆ తర్వాత మా కుటుంబ సభ్యులందరం క్రైస్తవ్యం ద్వారా స్వస్థత కోసం ప్రయత్నిద్దామని నిర్ణయం తీసుకున్నాం. మా గ్రామానికి చెందిన సక్కారాం అనే వ్యక్తి జున్నేర్ గ్రామంలో ఒక చర్చి ఉందని, అక్కడ క్రైస్తవులు పరిచర్య చేస్తున్నారని నాకు తెలియజేశాడు. దానితో నేను ఒక ఆదివారం రోజు అక్కడ జరుగుతున్న ఆరాధనలో పాల్గొన్నాను. సువార్తికుడైన సంపత్ భాయ్ గారు మిషనరీయైన ఎల్. మాసిలమణి గారు నా కొరకు ప్రార్థించారు. వారి ప్రార్థన ద్వారా నాకు స్వస్థత కలిగింది. ఆ రోజు నుండి మా

కుటుంబ సభ్యులందరం క్రైస్తవులం అయ్యాం. 1982 జులై 4వ తారీఖున జున్నేర్ గ్రామంలో మేమందరం క్రీస్తు శిష్యులం అయ్యాం.

1982 జులై 31 తారీఖున డోల్యంబర్ గ్రామ పెద్దయైన మోతిరాం భాయ్ గారి ఇంటి వద్ద మొట్టమొదటి ప్రార్థనా కూడిక నిర్వహించబడింది. సువార్తికుడైన సంపత్ భాయ్ గారు క్రమం తప్పకుండా ఆ గ్రామంలో రాత్రి కూడికలు నిర్వహించేవారు. జున్నేర్ గ్రామ ఆదివార ఆరాధనలకు 6 కుటుంబాల వారు హాజరయ్యేవారు. ఈ మొట్టమొదటి విశ్వాసులు, మన మిషనరీలు జున్నేర్ గ్రామ చుట్టుపక్కల గ్రామాలకు తీసుకువెళుతూ, అక్కడ సువార్త పరిచర్య చేయడానికి ఎంతగానో సహకరించారు.

**పరిచర్య వ్యతిరేక పరిస్థితులు, జరిగిన విచారణ గురించి మొట్టమొదటి విశ్వాసి సాక్ష్యం:** జున్నేర్ గ్రామానికి చెందిన 9 మంది పిల్లల్ని బేతేలు హాస్టల్ కి తీసుకు వెళ్లడంతో, ఇక్కడి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడైన అర్జున్ భాయ్ చౌదరి ఇక్కడ మొట్టమొదటిసారిగా వ్యతిరేకతను లేవదీశాడు. జున్నేర్ గ్రామ పెద్ద మన మిషనరీలు, సువార్తికులపై తీవ్రమైన వ్యతిరేకతని కూడగట్టి కొత్తగా క్రైస్తవులైన వారందరిపై విచారణ చేయసాగాడు. మను భాయ్, అతని భార్య ఆ విచారణా సభలో ధైర్యంగా యేసుక్రీస్తు గురించి సాక్ష్యం చెప్తూ, ఈ గ్రామంలో వ్యతిరేకత ఉన్న కారణంగా మిషనరీ కుటుంబాన్ని తమ గ్రామమైన డోల్యంబర్‌కి తీసుకెళ్తామని తెలియజేశారు. విచారణ బోర్డు వారు మిషనరీలు, సువార్తికులు తక్షణమే జున్నేర్ ను వదిలి వెళ్ళమని ఆదేశించడంతో, 1982 ఆగస్టు 30వ తారీఖున వారు జున్నేర్ ను వదలడం వెళ్లడం జరిగింది. దేవుడు, డోల్యంబర్ గ్రామ పెద్దని మిషనరీల ను ఆహ్వానించుటకై నియమించాడు.

**డోల్యంబర్ గ్రామ పెద్ద మోతిరాం భాయ్, సుఖీరావ్ భాయ్ రాథోడ్ గారి సాక్ష్యం:** నా భార్య పేరు గంగు బెన్ మోతీరాం రాథోడ్. ఆమె శారీరిక, మానసిక వైకల్యంతో బాధపడుతూ



తరచుగా ఇంటి నుండి పారిపోయేది. నేను భగత్‌లుగా పిలవబడే పూజారిని పిలిపించి పూజలు చేయిస్తూ కోళ్లను, మేకలను బలి ఇస్తూ కొబ్బరికాయలు కొడుతూ పూజలు చేసేవాణ్ణి. నేను ఆమె స్వస్థత కొరకు దైవిక మాంత్రికుల ుగా పిలువబడే షమన్ల చేత కూడా పూజలు చేయించాను, అయినా ఆమెకు స్వస్థత కలగలేదు. బోలీనాపద గ్రామంలో ఉండే నా భార్య బంధువులు కొంతమంది క్రైస్తవులుగా మారారు, వారు ఆమెను దహేర్ గ్రామ చర్చికి పిలిపించి ప్రార్థింపచేయగా, ఆమె స్వస్థత పొందింది. అప్పుడు నేను, నా కుటుంబ సభ్యులం అందరం యేసుక్రీస్తుపై విశ్వాసం ఉంచాం. నేను మా గ్రామ మనూ భాయ్ గారి ద్వారా జున్నేర్ నుండి మిషనరీలు పంపివేయబడుతున్నారని విన్నాను. దానితో నేను, మనుభాయ్ గారూ మాసిలామణి గారి కుటుంబాన్ని అహ్వా నుండి మా గ్రామానికి ఆహ్వానించాం. ఆ తర్వాత, 1982 నుండి ఇక్కడ పరిచర్య ప్రారంభమైంది. నేను, మా బావగారైన భిక్కు భాయ్ గారూ మిషనరీలకు తోడుగా వెళ్తూ, మా సాక్ష్యాలు చెప్తూ చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న అనేకమందికి సువార్త ప్రకటించే వాళ్ళం. ఒకనాడు ఎంతో చెడ్డ పేరు కలిగిన డోల్యాంబర్ గ్రామస్తులు, ఇప్పుడు క్రైస్తవులై పరిచర్యకు సహకరిస్తున్నారు.

**డోల్యంబర్ గ్రామానికి తరలిన మిషనరీలు:** 1983 మార్చి 12 తారీఖున మన మిషనరీ జున్నేర్ గ్రామాన్ని వదలి డోల్యంబర్ కి చేరుకున్నారు. అక్కడి అహ్వా సీఎన్ఐ చర్చ్ పాస్టర్ గారైన టీవీ గైక్వాడ్ గారు మన మిషనరీలు ఎదుర్కొన్న తీవ్రమైన వ్యతిరేకతలో వారికి ఎంతగానో సహాయం చేశారు. మన మిషనరీలు ఆ గ్రామపెద్ద వరండాలో తలదాచుకునే వారు, వారి ఇంటిలోని ఒక గదిలో ఉండేవారు. ఆ గదిలో వీరి తో పాటు మేకలు, ఆవులు, ఎద్దులు కూడా పడుకునేవి. మన మిషనరీల సాదాసీదా జీవితం అక్కడ జీవించే తెగల వారికి ఎంతో నచ్చింది. అంతేకాదు, మన మిషనరీలు అక్కడ ఉన్నవారికి అవసరమైన తక్షణ వైద్య సహాయాన్ని, ప్రథమ చికిత్సను కూడా అందించేవారు. దేవుడు ఈ గ్రామంలో అనేక అద్భుతాలు చేయడంతో, అనేకమంది యేసుక్రీస్తుని అంగీకరించారు

**సంఘ ఎదుగుదల:** వర్లీ తెగకు చెందిన దాలాభాయ్ గారు తన అనుభవాలను ఇలా తెలియజేస్తున్నారు: నేను 8 నుండి 10వ తరగతిలో వరకు పింప్రీ మాధ్యమిక పాఠశాలలో చదువుకున్నాను. నేను 10వ తరగతి సెలవులకు మా డోల్యంబర్ గ్రామానికి వచ్చినప్పుడు, నా కాలు ఎంతో

వాచిపోయి చీముతో నిండి ఉంది. నేను రాత్రంతా ఎంతో బాధతో ఏడుస్తూ ఉన్నాను. నేను మాసిలమణి గారిని పిలిపించుకుని, మా సోదరి సారూ బెన్, రానా బెన్ లతో కలసి ప్రార్థింప జేసుకున్నాను. అంత రాత్రి సమయంలో కూడా మాసిలామణి గారు నా కోసం ప్రార్థించారు. నాకు స్వస్థత కలగడంతో నేను 1985 ఆగస్టు సెప్టెంబర్ 27 తారీఖున క్రీస్తు సంఘం లో చేరాను. ఇప్పుడు నేను నియుక్త పాస్టర్ గా ఉత్తర భారత దేశంలో పరిచర్య చేస్తున్నాను.

గొప్ప పంట: 1983 అక్టోబర్ 24వ తారీఖున బొంబై భాండప్ తమిళ్ మెథడిస్ట్ చర్చికి చెందిన కొంతమంది సభ్యులు డోల్యంబర్ గ్రామాన్ని సందర్శించి మన మిషనరీ ఎల్ మాసిలామణి గారికి దాతృత్వం వహించారు. ఆరోజు రాత్రి 8 గంటల నుండి ఉదయం 7 గంటల వరకూ భజన మండలి జరిగింది. దానికి సుమారుగా 250 మంది హాజరయ్యారు. 1983 అక్టోబర్ 26వ తారీఖున ఎస్ రత్నమొణి, టీవీ గైక్వాడ్ గార్ల నాయకత్వంలో 75 మంది క్రీస్తు మందలో చేరారు. డోల్యంబర్ గ్రామ పెద్దయైన మోతీరాం భాయ్ గారు, వారి బావగారైన దిక్కు భాయ్ ( ఖర్భారి) గార్లు బాప్తిస్మాలు తీసుకున్నారు. రెవ. ఎస్ అరుల్ రాజ్ గారి నాయకత్వంలో, డోల్యంబర్ గ్రామంలో నవజీవన్ సేవ మండలి వారు అక్షరాస్యతా కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.

**చర్చి నిర్మాణం:** మోతిరాం భాయ్ గారి ఇంటి వద్దే ప్రార్థనా కూడికలన్నీ నిర్వహించబడుతూ ఉండేవి. విశ్వాసుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో, గ్రామంలో చర్చి నిర్మించాలనే సంకల్పం అందరికీ కలిగింది. చర్చి నిర్మాణం కోసం మోతీ రామ్ భాయ్ గారు తన స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. ఈ కచ్చా చర్చి గోడల నిర్మాణం కోసం అవసరమైన కలప వెదురుని గ్రామస్తులే ఇచ్చారు. మరియు ఈ కచ్చ చర్చి నిర్మాణానికి అవసరమైన శ్రమదానాన్నీ ఉచితంగానే చేశారు. 1984 జూన్ 27 తారీఖున ఈ మొట్టమొదటి చర్చి పై ఎస్ దేవదాసు గారు జెండా ని ఎగురవేసి, మందిరాన్ని దైవ మహిమార్థం ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆ ఆటవిక విశ్వాసులందరూ ఆయన్ని పూలమాలతో సత్కరించారు.ఈ ప్రతిష్టాపనా కార్యక్రమానికి 400 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. అప్పుడు జరిగిన భజనను అప్పటి సువార్తికుడు, ఆ తర్వాత నియుక్త పాస్టర్ యైన మధుకర్ గారు నేతృత్వం వహించారు.

**మందిర ప్రతిష్టాపన:** మొదట నిర్మించిన మందిరాన్ని 1990 ఏప్రిల్ 22వ తారీఖున నవీనీకరించడం జరిగింది. ఈ ప్రతిష్టా కార్యక్రమాన్ని ప్రాదేశిక ఫీల్డు కార్యదర్శి రెవ జాన్సన్ బర్నబాస్ గారు నిర్వహించారు. డి అబ్రహం గారు ఇక్కడ ఫీల్డు మిషనరీ గా పనిచేస్తున్న సమయంలో పక్కా చర్చికి ప్రణాళిక జరిగింది. మోతీరాం భాయ్ గారే మరొక చోట ఉన్న తన స్థలాన్ని ఈ మందిర నిర్మాణార్థం ఇవ్వగా, విశ్వాసులందరూ శ్రమదానం చేశారు. ఈ పక్కా చర్చి విస్తీర్ణం -50 అడుగుల పొడవు, 25 అడుగుల వెడల్పు. ఈ చర్చి నిర్మాణం 2007 సెప్టెంబర్ 25న పూర్తి కాగా, దీన్ని ప్రతిష్టాపన 2007 అక్టోబర్ 19న జరిగింది. రెవ అరుళ్ రాజు గారు తన బృందంతో వచ్చి చర్చిని ప్రతిష్టించారు. వర్లీ ప్రజలు ఎంతో సంతోషంతో ఈ ప్రతిష్టాపనా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ జయరాం భాయ్ మోతిరాం భాయ్ గారు ఈ చర్చికి కెటచిస్ట్ గా ఉంటున్నారు. ఈ చర్చికి 60 నుండి 90 మంది ప్రజలు హాజరవుతారు. ప్రతీ శుక్రవారం రాత్రి ప్రార్థనా కూడిక ఉంటుంది. ప్రతీ బుధవారం గృహదర్శనాలు నిర్వహించబడతాయి. డోల్యంబర్ గ్రామంలో ఎటువంటి వ్యతిరేకతలు లేవు. మను భాయ్ గారే మొదటి నుండి ఇప్పటివరకు సంఘ పెద్దగా ఉన్నారు. ఈ చర్చి నుండి సంపూర్ణకాల పరిచారకుల ుగా వెళ్లిన ధాలాభాయ్, సీతారాం భాయ్ లు ఇప్పుడు పాస్టర్లుగా పరిచర్య చేస్తున్నారు.

2013 ఏప్రిల్ లో పీపల్ వాడ ఫీల్డులోని బర్దిపద గ్రామంలో జరిగిన ప్రార్థనా కూడికలో, ఈ చర్చిని చర్చ్ ఆఫ్ నార్త్ ఇండియా వారితో సంకలనం చేయడం జరిగింది. 2004లో ప్రారంభమైన ఈ సంకలన కార్యక్రమం ఏప్రిల్ 2013లో పూర్తయింది. ఇలా సంకలనం చేయబడిన చర్చిలన్నీ సీఎన్ఐ డయాసిస్ వారి ఆధ్వర్యంలో నడిపించబడతాయి.

ఎఫ్ఎంపిబి సివార్తికులైతే గుజరాత్ సీఎన్ఐ ద్వారా నియమితులవుతారో వారే ఈ చర్చిలకు పాస్టర్లుగా వ్యవహరిస్తారు.

**ప్రార్థనా మనవులు:** ఈ గ్రామ ప్రజలందరూ రక్షింపబడినట్లు. విశ్వాసంలో జారిపోయిన వారందరి పునరుజ్జీవం కొరకు. యువ్వనస్థులందరూ క్రమం తప్పకుండ సంఘానికి హాజరవుటకు. విశ్వాసుల పిల్లలందరికీ మంచి విద్య ఉద్యోగ అవకాశాలు లభించుటకు.




## *Happy Birthday*

అలియాకిం జెనా, హరమోహన్ ప్రభుదాస్, జుబరాజ్ బర్ధన్, కె. హెన్రీ, దీపికా అలియాకిం, సంజయ్ కుమార్ బీరో, శ్రీమతి దీపికా అలియాకిం, సంజయ్ కుమార్ బీరో, శ్రీమతి ప్రిన్సెస్ రోసిట్టా లక్ష్మణన్, శ్రీమతి జ్యోతి నిర్మల పుష్పరాజ్, మనోజ్ కుమార్ పాణి, అరుణ్ ఘంటా, శ్రీమతి జగదీశ్వరి బాలాజి, దినేష్ కుమార్, శ్రీమతి ఊర్వశి దిగ్గల్

# జమ్మూ

## ఆర్.ఎస్. పురా

### లుంజలాల్ సాంగ్ & మేరీ నెంగ్నీకిమ్

4 గురు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. వ్యతిరేకత కారణంగా తాళం వేసిన అగర్సాక్ గ్రామంలోని చర్చి మళ్లీ ఆరాధన కోసం తెరవబడింది. సొబరం చర్చికి కొత్తగా వచ్చిన వ్యక్తి కూడా యేసు గురించి తన కుటుంబ సభ్యులకు సాక్ష్యమిస్తున్నాడు. అగర్సాక్ యొక్క వెనుకబడిన విశ్వాసులలో కొందరు తిరిగి చర్చికి వచ్చి తమ జీవితాలను తిరిగి సమర్పించుకున్నారు.

కులియన్ గ్రామంలోని విశ్వాసులు తమ విశ్వాసంలో క్రీస్తులో మళ్లీ పునరుద్ధరించబడాలి. వెన్నుముక సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చర్చి పెద్ద సునీత కుమారి పూర్తి వైద్యం కోసం. కరాగ్‌పూర్‌కు చెందిన పాప్లి దేవి వైద్య ఖర్చుల కోసం, శస్త్రచికిత్స జరిగింది. కుటుంబ కలహాల కారణంగా తమ శాంతిని మరియు క్రైస్తవ సాక్ష్యాన్ని కోల్పోయిన నిగల్‌ప్లూర్ విశ్వాసులు పశ్చాత్తాపపడడానికి. కొత్త పరిచయాలైన కులియన్ గ్రామానికి చెందిన జాను మరియు అర్నియా గ్రామానికి చెందిన చిత్తు మరియు విశాలిని కొరకు.

## బషోలీ

### సుర్కర్ రమేష్ & గవిట్ సునీతాబెన్

నలుగురు వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. కడిపహాడి గ్రామంలో రాత్రి సభను ప్రారంభించాము. సక్క గ్రామంలో కొత్త ఆరాధన బృందం ఏర్పాటు చేయబడింది. తన కొత్త ఇంటిని నిర్మించడానికి సహాయం చేసిన సాగర్ కుటుంబాన్ని దేవుడు ఆశీర్వదించాడు. దుష్ట ఆత్మ నుండి రింకీ దేవి విడుదల పొందింది.

మంగల్ గ్రామంలో నూతన ఆరాధన బృందాన్ని ప్రారంభించేందుకు తీసుకున్న కృషి ఫలించాలని. క్రైస్తవ పరిచర్య నిలిపివేత కోసం దల్‌బాద్ మరియు మారన్‌పూర్ గ్రామాల స్థానిక దేవాలయాల కమిటీ ఆదేశించింది. ఈ ప్రాంతాలలో గురు ఆరాధన యొక్క ఆరాధన పద్ధతిని అనుసరించకుండా ప్రజలను దూరం చేయడానికి దేవుని కార్యం కొరకు.




***Happy Birthday***

శ్రీమతి ప్రభా కమలి గాడ్విన్, శ్రీమతి వసావె హన్నా థామస్‌భాయ్, శ్రీమతి ఝరణి పరిచ్చా బిపిన్

## బజల్టా / ఉదంపూర్

### వసవే ఎలేష్ ప్రభు& సునీత వెచ్చ

### అరుణ్ & ఘంటా రేణు

వ్యక్తిగత సువార్త ద్వారా 132 మందికి సువార్త ప్రకటించబడింది. మహాసా మరియు బగత్ ప్రజా సమూహాలలో సువార్త కోసం తెరవబడిన తలుపులను బట్టి. 13 మంది కొత్త వ్యక్తులు కొత్త పరిచయాలుగా కనుగొనబడ్డాయి. పని, కుటుంబ సమస్యలతో ఆత్మహత్యల అంచుకు నెట్టివేయబడిన మన్వల్ గ్రామానికి చెందిన జెయ్యులలై కుటుంబానికి విశ్వాసులు ప్రార్థన చేయడంతో శాంతిని పొందారు.

మహాసా మరియు బసుత్ ప్రజా సమూహాల నుండి అనేకుల మారుమనస్సు కొరకు. ఉపాధ్యాయుల కొరతతో పాఠశాలలు మూతపడడంతో విద్యార్థులు గ్రామాల్లో తిరుగుతూ డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నందున, ఈ పరిస్థితిలో మారునట్లు. బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, నిరక్షరాస్యత మరియు చేతబడి నిర్మూలించబడాలి. పక్షవాతంతో బాధపడుతున్న మా మిషనరీ అత్తగారు వైద్యం పొందడం కోసం.

# హిమాచల్ ప్రదేశ్

## రాంపూర్

### దౌజాపావో గైట్ & ఫ్లోరెన్స్ లాంవుంగ్

మత తిరుగుబాటు జరిగిన 2 సంవత్సరాల తరువాత, ప్రభువు మా మిషనరీ కుటుంబాన్ని మణిపూర్‌లోని తన బంధువులను సమీప రాష్ట్రాలలో ఆశ్రయం పొందేందుకు వెళ్ళేలా చేసాడు. 8 గ్రామాల్లో సువార్త సభలు నిర్వహించాము. ఈ సమావేశాలను మళ్లీ నిర్వహించేందుకు 13 కుటుంబాలు ఆహ్వానం పలికాయి. లక్ష్మీదేవి ప్రార్థనలకు ప్రతిస్పందనగా భుజం గాయం నుండి స్వస్థత పొందింది.

కసాబాద్ ప్రాంతంలో సువార్తను వ్యతిరేకిస్తున్న గోకుల్‌రాం, జనీలాల్, మణిరాం, సూర్య ప్రకాష్ మరియు లక్ష్మీరాం పశ్చాత్తాపపడి మన ప్రభువు ప్రేమను రుచి చూడాలని. డేరాజ్ మరియు రామ్‌గాలి కుటుంబానికి సాక్ష్యమివ్వడం కోసం. ప్రభువు ప్రేమను రుచి చూసేందుకు ర్వోర ఫీల్డ్‌లో నిర్వహిస్తున్న ఆరాధనను వ్యతిరేకించే బావదీప్ మారుమనస్సు కొరకు. కొత్త విశ్వాసులు సంధర్మణి, సునేనా మరియు దీపక్ మన ప్రభువైన యేసుక్రీస్తు గురించిన జ్ఞానంలో ఎదగడానికి.




*Fasting Prayer Day*

**Happy Birthday**

కె. కరుణాకరన్, శ్రీమతి ప్రిన్సెస్ నగోమి విక్టర్

## రెకాంగ్పియో

### శంకర్ ఎ & దుర్గా దేవి రూత్

సువార్త 4 ప్రదేశాలలో ప్రకటించబడింది మరియు దాదాపు 600 మంది సువార్తను విన్నారు. సోల్ విజేతల శిక్షణ కార్యక్రమం , మహిళల ప్రత్యేక సమావేశం, యువజన శిబిరం మొదలైన వాటిని విజయవంతంగా నిర్వహించడం కోసం. ప్రభువు విజయ్ ప్రసాద్ - సంగీత కుటుంబానికి బిడ్డను అనుగ్రహించాడు. బహారి మరియు రెకాంగ్పియో గ్రామంలోని వెనుకబడిన విశ్వాసులు తిరిగి బలపడుతున్నాడు.

క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్న మన్సుభ , సునీత, ఉష, బాబాగాసి , బల్వీర్, రమేష్, మీరా, మమత, శశికుమార్ మరియు పూనమ్ తమ విశ్వాసంలో స్థిరంగా ఉండాలని. మధుమేహం, థైరాయిడ్, కిడ్నీలో రాళ్లు మొదలైన వివిధ వ్యాధులతో బాధపడుతున్న రాంబియారి వైద్యం కోసం. సాంగో ప్రాంతంలో కొత్త ఆరాధన బృందాన్ని ఎటువంటి అవాంతరాలు మరియు వ్యతిరేకత లేకుండా ప్రారంభించడం కోసం.

## పంజాబ్

## అహ్మద్ఘర్మండి

### కృపా రక్షణ & షెకీనా

చర్చిలో మంచి విశ్వాసం ఉన్న వ్యక్తి పెద్ద వాహన ప్రమాదం నుండి తప్పింపబడ్డాడు. జితేంద్ర సింగ్ తీవ్రంగా చర్చికి వచ్చి ప్రార్థన చేసిన తర్వాత మైగ్రేన్ నుండి స్వస్థత పొందాడు. ఈ మండుతున్న వేసవి తాపం నుండి మన విశ్వాసులు మరియు మిషనరీలపై ప్రభువు యొక్క రక్షణను బట్టి.

సఖిరా, మథప్గర్, తలిర్, జందలి మరియు రోగి తార్ గ్రామాలలో పిల్లల శిబిరం ఒక ఆశీర్వాదం కావాలని. సువార్త ప్రకటన కోసం చేసిన కృషికి మంచి ఫలాలు అందుతాయి. రీనా, జెస్సీ, గుర్ప్రీత్ మరియు అంజులకు ప్రభువు బిడ్డలను అనుగ్రహించునట్లు. విపరీతమైన మూత్ర విసర్జనతో బాధపడుతున్న మా మిషనరీకి స్వస్థత కొరకు.

## ప్రార్థన కొరకు మనవి!

మహారాష్ట్రలోని ధడ్గావ్ క్షేత్రానికి చెందిన కృష్ణన్ అనే విశ్వాసి చర్చికి సంబంధించిన కార్యకలాపాల్లో ముందుండేవాడు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని, జీవనోపాధిని పోషించేవాడు. ఒకరోజు అతను తన గ్రామం నుండి అకల్కువాకు ప్రయాణీకులను తీసుకువెళుతున్నప్పుడు, ఆటో ప్రమాదానికి గురైంది మరియు అతని ఆటోలో ప్రయాణిస్తున్న ఒక మహిళ మరణించింది. చూపరులు కృష్ణన్‌దే తప్పు అని నిర్ధారించి, మహిళ మరణానికి అతనిపై ఆరోపణలు చేసి కొట్టారు. గ్రామ కమిటీ సమావేశమై 4 లక్షల జరిమానా విధించారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకున్నా పట్టించుకోలేదు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కృష్ణన్ కోసం మీ హృదయపూర్వక ప్రార్థనలను మేము అభ్యర్థిస్తున్నాము.




*Happy Birthday*

శ్రీమతి లౌడ్సీ డైలిస్ అరున్‌మణి, సత్యప్రకాష్, శ్రీమతి అమోజిత బినిత్ ప్రసాద్

## బుధ్లాడ

### హమోమ్ నాబా & దులాంటి రియాంగ్

మూడు నెలల పాటు కోమాలో ఉన్న విక్కీ ప్రార్థనలకు ప్రతిస్పందనగా కోలుకుంటున్నాడు. బగదూర్‌లోని లాలా కలాన్‌లో తొలిసారిగా జీసస్ చిత్రాన్ని ప్రదర్శించారు. ధిన్నా గ్రామంలో మొదటిసారిగా సువార్త ప్రకటన జరిగింది. మునాక్ గ్రామానికి చెందిన డింపుల్ దుష్ట ఆత్మల నుండి విడుదల పొందింది.

విశ్వాసి నార్సింగ్ క్రీస్తుపై తన విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్నాడు, జస్వీర్, సిమ్లూ, అర్ష్‌దీప్, బాబీ, సరిపీజిత్, హర్మాన్ మరియు నీలు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్నారు. అహ్మద్‌పూర్ మిషన్ ప్రాంతంలో మొదటిసారిగా జీసస్ చిత్రం సాఫీగా ప్రదర్శించడం కోసం.

## లెప్రోగాగా

### ఇసాక్ అబెల్ & అన్నా రోస్లిన్

రాజ్‌పుత్ కమ్యూనిటీ విశ్వాసులకు శిక్షణా కార్యక్రమం అందించబడింది. జగదాపూర్‌కు చెందిన సందీప్ ప్రార్థనల ద్వారా న్యుమోనియా నుంచి కోలుకున్నాడు. లెప్రాగాగా గ్రామానికి చెందిన సీమా దేవి అల్లుడు చనిపోవడంతో, ఆమె తనపై పెట్టిన తప్పుడు కేసు నుంచి విముక్తి పొందింది.

గావుడాన్ గ్రామంలో ఆరాధన కార్యక్రమాలు ప్రారంభం కావాలి. యేసు సినిమా జగద్‌పూర్, జువెర్ గ్రామాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రదర్శింపబడాలని , ఫలప్రదంగా ఉండేందుకు. లెప్రోగాగా గ్రామం యొక్క నూతనంగా నిర్వహించబడిన సువార్త బృందం పరిసర ప్రాంతాలలో సమర్థవంతంగా పరిచర్య చేయగలగడం కోసం. మాదకద్రవ్యాల బానిసలను వారి బానిసత్వం నుండి విడుదల చేయడంలో మరియు వారికి కూడా పునరావాసం కల్పించడంలో ఫలాలను అందించడానికి వారి మధ్య పరిచర్య జరిగింది.

## మానస

### డెబ్రతో బిస్వాస్ & మన్నా సింగ్

12 మంది వ్యక్తులు యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. 7 కుటుంబాలు విశ్వాసంలోకి రావడానికి మరియు ఆరాధనకు హాజరు కావడానికి సిద్ధంగా ఉన్నారు. బల్వీర్ సింగ్, పాప్లీ సింగ్, సుక్దీప్ సింగ్ మరియు బల్రాజ్ సింగ్‌లు తమ సొంత ఇళ్లు కొనగలిగేలా ప్రభువు వీలు కల్పించాడు.

పథల్‌బస్తీ , బిల్సియా మరియు పోహా గ్రామాలలో నిర్వహించాలనుకున్న సువార్త మీటింగ్ విజయవంతం కావడానికి. చర్చికి కొత్తగా వస్తున్న 8 కుటుంబాలు ప్రభువును లోతుగా తెలుసుకోవటానికి మరియు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించడానికి . స్థానిక సువార్తికులు తమ మిషన్ ఫీల్డ్‌లలో సేవ చేస్తున్నప్పుడు వారి మంచి ఆరోగ్యం మరియు నమ్మకమైన నిబద్ధత కోసం.




### Happy Birthday

శ్రీమతి పుష్పాంజలి దృబరాజ్, శ్రీమతి నీల హన్స్‌డా ముర్ము, శ్రీమతి మేదంకి శ్రీనివాసరావు, శ్రీమతి దేవిరాథణి జయబీర్ సింగ్, శ్రీమతి సుబిలా విను, శివశంకర్, శ్రీమతి కిరణ్ దేవి అఖిలేష్, శ్రీమతి దిగుమర్తి ప్రశాంతి అనిల్, శ్రీమతి ప్రమీలా సింగ్ లిమ్మా, హన్నా సింగ్

## సంగ్రూర్

### గింభాల్ దిలీప్ బిరాలీ & రిటాబెన్

'మీ కోసం శుభవార్త' అనే షార్ట్ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను దాదాపు 70 మంది చూశారు. కంసాలి గ్రామంలో చాలా మంది సువార్తను ఆసక్తిగా స్వీకరించారు. కొత్తగా విశ్వాసంలోకి వచ్చిన హర్పన్ కౌర్, పాల్ కౌర్ మరియు నాసిప్ కౌర్ ప్రభువులో ఎదగడానికి. విడాకుల కోసం దాఖలు చేసే అంచున ఉన్న సోమ్‌వీర్ కుటుంబం ప్రార్థనలకు ప్రతిస్పందనగా రాజీపడి కలిసి జీవించడం ప్రారంభించింది.

అనారోగ్యం కారణంగా తమ పరిచర్యను నిర్వహించలేకపోతున్న మా స్థానిక సువార్తికుడు సోనీ మసీహ్ మరియు అతని భార్య గుర్‌ప్రీత్‌పై దేవుని స్వస్థత కోసం. చర్చి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న సోమరాణిని , ఆమె ముగ్గురు కొడుకులను అడ్డుకున్న సోమరాణి భర్త పశ్చాత్తాపం కోసం. విశ్వాసి యొక్క పిల్లలు మంచి క్రైస్తవ జీవిత భాగస్వాముల కొరకు. దేవుని రాజ్య విస్తరణ కోసం 10 వేర్వేరు ప్రదేశాలలో ఆరాధన కేంద్రాలను స్థాపించడానికి తీసుకున్న ప్రయత్నాల కోసం .

# ఉత్తరాఖండ్

## దినేష్‌పూర్

### శివకుమార్ సి & సుశీల మరక్

పరమజీత్ కౌర్ కుమారుడు అజిత్ క్రైస్తవ వివాహ వేడుక కోసం. ఉద్యోగం కోసం కష్టపడుతున్న గురుప్రీత్ కౌర్ భర్త కోసం, చర్చికి వచ్చి హృదయపూర్వకంగా ప్రార్థనలకు జవాబుగా ప్రభువు ఉద్యోగాన్ని ఇచ్చాడు.

రోమానియాకు తన అంతర్జాతీయ పర్యటన కోసం ఎదురుచూస్తున్న తైనుంబర్ గ్రామానికి చెందిన విశ్వాసి అజయ్ కోసం. డిబ్రీ బ్లాక్ గ్రామ అధిపతి దుష్ట ఆత్మ నుండి విముక్తి పొందడం కోసం . అమర్కల్ చేతిలో ఫ్రాక్చర్ నుంచి కోలుకోవడం కోసం. ప్రభువు హర్షిత్ కుటుంబానికి బిడ్డను అనుగ్రహించాలని.




## *Happy Birthday*

శ్రీమతి మాబెల్ ఫ్లోరెన్స్ శామ్యూల్, శ్రీమతి టెక్కం సంగీత సునీల్ కుమార్, శ్రీమతి సలోమి హన్స్‌డా లుబిన్

## నానక్‌మట్ట

### రామస్వామి & ఆంథోని రాజం

సుందర్ నగర్‌కు చెందిన సరేందర్‌ను తప్పుడు కేసులో అరెస్టు చేసినప్పుడు, అదే రోజు సాయంత్రం చర్చిలో ప్రార్థనలు చేసినప్పుడు పోలీసు కస్టడీ నుండి విడుదలయ్యాడు. బెంగాలీ కాలనీకి చెందిన సరస్వత్‌లోని బ్రెస్ట్ ట్యూమర్ క్యాన్సర్ లేనిదిగా నిర్ధారణ అయింది. పిప్లియా గ్రామానికి చెందిన సోనూ కుటుంబం సువార్త కోసం చూపిన ఆత్రుతను బట్టి.

హర్దల్‌పూర్ గ్రామానికి చెందిన సన్ని కంటి వ్యాధి నుండి స్వస్థత కొరకు. ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన సోను గురించి సోను కుటుంబానికి సమాచారం అందింది మరియు అతకు క్షేమంగా తిరిగి రావడానికి. గురుప్రీత్ కౌర్ కిడ్నీ ఇన్‌ఫెక్షన్ నయం కావడానికి. హర్సత్‌పూర్‌కు చెందిన ప్రీతికి మూర్ఛ వ్యాధి నుండి ఆమె భర్త వైద్యం కోసం. నిర్వహించాల్సిన పరిచర్య కార్యక్రమాలు ఆశీర్వాదం కోసం.

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & సుమిత్రాబెన్

మా మిషనరీ కుటుంబంపై దేవుని అద్భుత రక్షణ కోసం, కొండ ప్రాంతంలో వెళ్తున్న వారి బస్సు వర్షాలు మరియు దృశ్యమానత లేకపోవడం వల్ల బోల్తా పడి పడిపోయింది. వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మోనికా రక్తహీనత నుండి కోలుకుంది. ఆమె తన భూమిలో తవ్విన గొట్టపు బావిలో నీరు రాలేదు, ఆమె నీటి కోసం ప్రార్థిస్తూ నిర్విరామంగా ప్రభువు వైపు చూసింది. వారు ప్రార్థన చేసినప్పుడు ప్రభువు సంగీత యొక్క ఎండిపోయిన గొట్టపు బావిలో నీటితో అనుగ్రహించాడు.

వ్యతిరేకత ఉన్నప్పటికీ, కొలబన్వారి గ్రామంలో తెరచిన తలుపుల కోసం. బాజ్‌పూర్ ప్రాంతంలో పరిచర్య కోసం నిబద్ధతతో ఉన్న స్థానిక సువార్తికుడు కొరకు. సయనకు కడుపు క్యాన్సర్ మరియు సుతం కాలేయ క్యాన్సర్ నుండి స్వస్థత కొరకు. పిల్లలకు బైబిల్ సత్యాలను ఆటంకం లేకుండా బోధించి గ్రామాల్లో కొనసాగడం కోసం. తల్లిదండ్రులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా పిల్లలను ఇంగ్లీషు నేర్చుకునేలా పంపాలి.

# హర్యాన

## తోషం

### అజయ్ బర్డే

ఇద్దరు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. బర్వాలా ఫీల్డ్‌లో నిర్వహించిన సోల్ విన్నర్స్ శిక్షణా శిబిరంలో మా విశ్వాసులలో ముగ్గురు పాల్గొన్నారు. బాలవాస్ గ్రామ ప్రజలలో శుభవార్త వినాలనే ఉత్సాహం కోసం. చర్చి పెద్ద బిస్సీలాల్ కుమారుడు ప్రియాంషి తన గ్రాడ్యుయేషన్ చదువును పూర్తి చేశాడు.

చర్చి పెద్ద పవన్ తన తల్లి మరణానంతరం అనేక బాధలను అనుభవిస్తున్న వారి కుటుంబానికి ప్రభువు ఆదరణ కొరకు. బాలవాస్ గ్రామంలో ఆదివారం ఆరాధన ప్రారంభమగునట్లు. ప్రణాళికాబద్ధంగా నిర్వహించే మహిళా సమ్మేళనం, యువజన సమ్మేళనం, బాలల శిబిరం విజయవంతమై ఫలవంతమవ్వాలి.




## *Happy Birthday*

శ్రీమతి జాబె అమృతా ఇరైపిచ్చె, చిత్తరంజన్ టాండీ,

దీపార్తన, దీపికా రాణి పాణి

# కలన్‌వాలి

## విజయ్‌కుమార్ ఆర్ & జెబాల ఎస్

అమర్‌దీప్ కౌర్ మరియు పవన్‌దీప్ సింగ్‌లను దుష్టశక్తి నుండి విముక్తి విడుదల పొందారు. టిబితో బాధపడుతున్న జగదీష్ కుమార్‌కు అద్భుత వైద్యం లభించింది. రుణం చెల్లించనందున, బ్యాంకు తన పేరుకు ఆస్తిని జతచేసింది. పాపి బెన్ యొక్క తీవ్రమైన ప్రార్థనల కారణంగా, ఆమె భర్తపై చర్య వాయిదా పడింది .

తన తండ్రి మరణం వలన నిరుత్సాహంలో ఉన్న జెగాదికి ఓదార్పు కోసం. విశ్వాసులలో కనిపించే మద్యపానం మరియు వ్యభిచారం అనే చెడు అలవాటు దూరమవ్వడానికి. ప్రణాళికాబద్ధమైన మహిళా సమావేశం మరియు శిక్షణా సమావేశాలను విజయవంతంగా నిర్వహించడం కోసం.

# జీవన్ నగర్

## అలియాకిం జెనా & దీపిక

దిలీప్ నగర్‌కు చెందిన మన్‌దీప్ తన వాహనంలో ప్రయాణీకులను ఎక్కించేటప్పుడు వాహనం యొక్క యాక్సిల్ బార్ విరిగిపోయినప్పుడు ప్రభువు కాపాడాడు. ఇద్దరు వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. ఫాలోఅప్ పరిచర్య 12 గ్రామాల్లో సమర్థవంతంగా నిర్వహించబడింది. పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా గ్రంథాలను కంఠస్థం చేసి పఠించారు.

విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కోసం సిద్ధంగా ఉన్నారు, కానీ అనేక ఇతర పనుల కారణంగా అలా చేయని వ్యక్తులు, క్రీస్తుపై తమ విశ్వాసాన్ని మళ్లీ ఒప్పుకోవలసి ఉంది. ఉద్యోగాల కొరత కారణంగా నిరుత్సాహానికి గురైన లంబి గ్రామంలోని విశ్వాసులకు ఆత్మలో ప్రోత్సాహం మరియు వారి కోసం దేవుని ఏర్పాటును కనుగొనడం. కొరకు. తన తల్లిదండ్రులకు తిరుగుబాటు చేసి గ్రామంలో తిరుగుతున్న సుక్విందర్ సింగ్ పశ్చాత్తాపం కోసం. ఆధ్యాత్మిక ఆశీర్వాదం కోసం నిర్వహించే సత్సంగ్ కార్యక్రమం కొరకు.

# రాజస్థాన్

# హనుమాన్‌ఘర్

## ముధవత్ రాజు నాయక్ & భూక్యా ఝాన్సీబాయి

తప్పుడు కేసుపై దుబాయ్‌లో అరెస్టయిన సింగు , అతని కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా ప్రార్థనలు చేయడంతో విడుదలను పొంది సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చాడు. గోల్విందర్ సింగ్ ప్రార్థన చేసినప్పుడు ఉద్యోగం పొందేందుకు ప్రభువు సహాయం చేశాడు . సంతోష్ సింగ్ కొనుగోలు చేసిన కొత్త ఇంటిని బట్టి. కన్నీళ్లతో మనస్ఫూర్తిగా ప్రార్థించిన నెమునేర్‌కు దేవుడు బిడ్డను ప్రసాదించాడు .

మద్యానికి బానిసై తన కుటుంబానికి మరియు అతని గ్రామానికి చాలా ఇబ్బంది కలిగించే ఆశిష్ యొక్క పశ్చాత్తాపం కోసం. ప్రేమ్ సింగ్ కుటుంబంలో శాంతి నెలకొనడానికి. ఒకప్పుడు పరిచర్యలో ఉండాలనే ఆత్రుతతో ఉండి ఇప్పుడు నిరుత్సాహానికి గురైన జక్కర్ సింగ్ ప్రభువును సేవించడానికి తిరిగి రావాలి.




*Happy Birthday*

బ్రైట్ జయకుమార్, బిదూష్ కుమార్ నాయక్, శ్రీమతి ప్రభాషిణి పవన్ కుమార్

## గంగానగర్

### బోదర్ అమృత్ బాయి & సువేరా మార్తాబహెన్

55 ప్రాంతాల్లో నిర్వహించిన మహిళా ప్రత్యేక సమావేశం. రవాణా వాహనంలో దొంగిలించబడిన రూ.22,000 విలువైన విడిభాగాలు దొరికాయి. 16 ఎస్ కాలనీలో తొలిసారిగా నిర్వహించిన విబిఎస్‌లో 12 మంది చిన్నారులు పాల్గొన్నారు. 5ఎస్ మరియు 9ఎస్ గ్రామాలలో చేసిన ఫాలోఅప్ పరిచర్య మంచి ఫలితాల్ని ఇచ్చింది.

జైలులో మగ్గుతున్న రవీందర్ చివరికి స్వేచ్ఛను పొందేందుకు. పశ్చాత్తాపం చెంది మారిన జీవితాన్ని గడపడానికి. ప్రమాదవశాత్తు వ్యవసాయ వాహనం చక్రాల కిందకు వెళ్లిన కొడుకును పోగొట్టుకున్న రవీందర్‌కి ఓదార్పు కోసం. మా మిషనరీ కొడుకు ఢిల్లీలో పారామెడికల్ కోర్సులకు సీటు సంపాదించడానికి.

## ఢిల్లీ

## పట్పార్‌గంజ్

### జాన్ డేవిడ్సన్ & ఎస్తేర్

తమ విశ్వాసం నుండి వైదొలిగిన రవి, కాలా, గీత తిరిగి విశ్వాసంలోకి రావడానికి. భర్త మరణానంతరం వెనక్కి తగ్గిన సుశీల పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి వచ్చింది. ర్ఘూన్సీ చిల్డ్రన్స్ హెూమ్‌లో హాస్టల్ అడ్మిషన్ కోసం బిగు, తాన్య, భూమిక తమ చదువును తాత్కాలికంగా నిలిపివేసిన తర్వాత తిరిగి చదవడానికి. తన భార్య హెప్సీతో రాజీపడిన ప్రేమ్.

సంతానం కోసం ఎదురుచూస్తున్న ఈసా – సిమ్రాన్, రవి – ఎలిసబెత్ కుటుంబాన్ని ప్రభువు ఆశీర్వదించాలని. స్వప్న మరియు భావనను దుష్ట ఆత్మ నుండి విముక్తి కోసం. గత ఏడాది కాలంగా మంచం పట్టిన దివ్య వైద్యం పొందేందుకు. ఒక క్రైస్తవ విశ్వాసి రాణి మరణం కారణంగా, ఆమె 5 ఏళ్ల బిడ్డ సంరక్షణ హక్కులు ఆమె అవిశ్వాస భర్త వద్ద ఉన్నాయి, అయితే రాణి తన బిడ్డను క్రిస్టియన్ పద్ధతిలో పెంచాలని కోరుకుంది. ఈ పరిస్థితిలో ప్రభువు తన కార్యం చేయునట్లు.

**9**
**జూలై**
మంగళవారం

# ఉత్తర ప్రదేశ్

## ఘట్టంపూర్

### జంఖోలున్ టౌతాంగ్ స్లై & థాంచింగ్ హౌజెల్

ముగ్గురు వ్యక్తులు మన ప్రభువు ప్రేమను రుచి చూశారు.చర్చి పెద్ద  పాల్ గోవింద్ తన క్రైస్తవ విశ్వాసం కోసం వేధింపులుకు గురై మళ్లీ పరిచర్యలో పాల్గొనడం ప్రారంభించాడు. వ్యక్తిగత సువార్త ద్వారా 45 మందికి సువార్త ప్రకటించబడింది మరియు వారిలో 21 మందికి కొత్త నిబంధనలు పంపిణీ చేయబడ్డాయి. తీవ్రమైన జ్వరం కారణంగా కోమాలోకి వెళ్లిన మా మిషనరీ కొడుకు కోసం విశ్వాసంతో చేసిన ప్రార్థనలకు ప్రతిస్పందనగా ఆసుపత్రిలో చేరిన తర్వాత కోలుకున్నాడు.

వేధింపుల కారణంగా లాక్‌డౌన్‌లో ఉన్న ఘట్టంపూర్ చర్చి ఆరాధన సేవల కోసం మళ్లీ తెరవబడునట్లు. తన కొడుకు మృతి పట్ల పసుంద్ లాల్ కుటుంబ ఓదార్పు కోసం. తన కుటుంబాన్ని పేదరికం నుంచి గట్టెక్కించడానికి రమేష్‌కి ఉద్యోగం కొరకు. మన స్థానిక సువార్తికుడు గీత తండ్రి రామ్ చరణ్ స్వస్థత పొందేందుకు మరియు క్రీస్తు యేసును అంగీకరించడానికి.

## బస్తీ

### శ్రీనివాసన్ జె & షీబా జి

రెండేళ్లపాటు బంగార్ట్ గ్రామంలో మూసి ఉన్న చర్చిలో ఆరాధన కార్యక్రమాలు తిరిగి ప్రారంభమయ్యాయి. పిల్లలకు బైబిల్ తరగతులు కూడా నిర్వహించారు. రాంనగర్‌కు చెందిన సాధనకు శస్త్రచికిత్స లేకుండానే గర్భాశయంలో కణితి నయమైంది. మా మిషనరీ కూతురు సిఎంసి వెల్లూరు నిర్వహించిన ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించింది.

నిరంతరం యాసిడ్ రిఫ్లక్స్ సమస్యతో బాధపడుతున్న కాన్సిరాం స్వస్థత కోసం. టీసాట్ గ్రామ విశ్వాసి అయిన రేఖ కోసం, మన ప్రభువు యొక్క వైద్యం మరియు ఓదార్పునిచ్చే స్పర్శను అనుభవించడానికి, తీవ్రమైన మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న ఆమె 5 నెలల పిండానికి గర్భస్రావం చేయాలని వైద్యులు నిర్ణయించుకున్నందున బాధతో ఉన్నారు. మద్యానికి బానిసైన గ్రామాల్లోని విశ్వాసులకు విముక్తి లభిస్తుంది.




**Happy Birthday**

శ్రీమతి దేవికా కిరుబా కుల్లు, శ్రీమతి బినితా టొప్పొ పౌల స్, మల్ల విద్యసాగర్, జగ్మోహన్ సింగ్

## జాతీయ శిక్షణా సంస్థ

### రాజదురై ఎన్ & ప్రేమ

యుపి రాష్ట్రానికి దేవుడు నియమించిన ఎన్నికల ఫలితాలను బట్టి, ఫీల్డ్‌లో మిషనరీ పని కోసం శిక్షణ పొందుతున్న 23 మిషనరీల రెండు గుంపుల కోసం. మన మిషనరీ శాంతకుమార్ ద్వారా క్రీస్తు వైపుకు నడిపించబడుతున్న పోక్రాయన్ గ్రామంలోని కమ్యూనిటీ యువత మరియు ఫీల్డ్ పరిచర్యలో ఉపయోగించబడుతున్న యువత కోసం. నట్ కమ్యూనిటీకి చెందిన 'అంటరానివారు'గా వర్గీకరించబడిన పిల్లలు మన ప్రాజెక్ట్ ద్వారా తమ పాఠశాల విద్యను ముగించారు మరియు ఇప్పుడు ఉన్నత చదువుల కోసం కళాశాలలో నమోదు చేయబడ్డారు. మూసివేసిన బహవా చర్చికి సంబంధించిన కేసు విచారణను నిర్వహించిన న్యాయమూర్తి మా స్థానిక సువార్తికునికి అనుకూలంగా మాట్లాడి ఈ కేసులో మాకు ఆశను తెచ్చారు. చర్చిపై కేసు పెట్టిన ప్రత్యర్థి మధు శుక్లాను హెచ్చరించారు.

నట్ సమాజంలోని పిల్లలందరూ ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం పొందాలి. బహవా చర్చిపై కేసు న్యాయపరమైన ముగింపుకు రావడానికి మరియు చర్చి సేవల కోసం చర్చిని మళ్లీ తెరవడానికి. మా మిషనరీ నిబద్ధత మరియు ఉత్సాహంతో పనిచేయడం కొరకు. మిషన్ ఫీల్డ్‌లలో యువజన శిబిరాల్లో పాల్గొనే అనేక మంది యువత మిషనరీ పని కోసం తమను తాము అంకితం చేసుకోవడానికి. విశ్వాసుల మధ్య కలహాలు కలిగించే వారి పశ్చాత్తాపం కోసం.

## మధ్యప్రదేశ్

## చిరియా

### మహేంద్రన్ & పుష్పం

విశ్వాసులు రాత్రంతా ఉపవాస ప్రార్థనలు 6 ప్రదేశాలలో నిర్వహించారు. బజార్‌గూడ గ్రామంలో నిర్వహించిన విబిఎస్‌కు పలువురు క్రైస్తవేతర చిన్నారులు హాజరయ్యారు. జండియా గ్రామంలో భజన కార్యక్రమం, సువార్త సభ విజయవంతంగా నిర్వహించారు . క్యాన్సర్‌తో బాధపడుతున్న గుడువబాని గ్రామానికి చెందిన శాంతారాం 3 నెలలపాటు నిత్యం చర్చికి వచ్చి ప్రార్థనలు చేసేవాడు. అయితే, గ్రామంలో ఎవరికీ అతని విశ్వాసంపై ఎలాంటి సమస్య రాకూడదని అతని కుటుంబం భరోసా ఇచ్చింది.

బిపిల్య గ్రామానికి చెందిన కాలు నోటి క్యాన్సర్ నయం కావడానికి. నడవలేని స్థితిలో ఉన్న 7 ఏళ్ల జ్యోతికి వైద్యం కొరకు. సెమ్మల్‌కోట్ ప్రాంతంలో సువార్తపై వ్యతిరేకత చూపే మౌర్సియా సోదరులు పశ్చాత్తాపపడేందుకు. బిల్గేట్ గ్రామంలో చర్చి నిర్మాణాన్ని విజయవంతంగా నిర్మించడం కోసం. మా స్థానిక సువార్తికుని భార్య మమతా వకోలా తన గర్భాశయంలోని వ్యాధి నుండి స్వస్థత కొరకు.

11
జూలై
గురువారం

*Happy Birthday*

టి. పాల్ సంపత్

## దబ్రా

### సతికాంత పరిచా & సాగరిక ప్రధాన్

ఆరాధన కార్యక్రమాలను చాలా అర్థవంతంగా నిర్వహిస్తున్న మా చర్చి పెద్ద మనోజ్ కోసం. కొత్తగా చర్చికి రావడం ప్రారంభించిన సురేంద్ర హాసీనా కుటుంబం. పితార్వార్ మిషన్ సబ్ ఫీల్డ్‌లో రాత్రి సువార్త సమావేశాన్ని నిర్వహించడానికి దేవుడు మాకు సహాయం చేశాడు . కోల్‌కతాలో జరిగిన ప్రాంతీయ మిషన్ మీట్‌లో పాల్గొని ఆశీర్వాదం పొందేలా ప్రభువు మాకు సహాయం చేశాడు.

ప్రేమ్ నగర్‌లో ఆగిపోయిన చర్చి నిర్మాణాన్ని పునప్రారంభించాలి. పితార్వార్ మిషన్ సబ్ ఫీల్డ్‌లో స్థానిక సువార్తికులుగా సేవ చేయడానికి నిబద్ధత గల వ్యక్తులను ప్రభువు లేపునట్లు. విశ్వాసంలో నిరుత్సాహంగా ఉన్న నంగిస్రాయి గ్రామంలోని విశ్వాసులు ప్రభువుతో తమ సహవాసంలో బలపడేందుకు.

## పాల్

### వెంకటేష్ వడ్డార్ & షీబా పి

3 గ్రామాలలో 425 మందికి సువార్త పంచబడింది. 6 చోట్ల నిర్వహించిన మహిళా సమ్మేళనంలో 64 మంది మహిళలు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి కింద పడిపోయిన పోలానా గ్రామానికి చెందిన కర్మసింగ్‌కు విశ్వాసులు గుమిగూడి ప్రార్థనలు చేయడంతో మళ్లీ తేరుకున్నాడు. కర్కడ గ్రామానికి చెందిన సర్దార్ బాలుడు ప్రార్థన చేయగా స్వస్థత పొందాడు.

పూర్ణపట్ట గ్రామంలోని విశ్వాసులు తమ భూమికి పట్టాలు పొందగలిగేలా. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత పుట్టిన ఆడబిడ్డను కోల్పోయిన బిప్పర్‌కుండ్ గ్రామానికి చెందిన కిరణ్ కుటుంబానికి ఓదార్పు కోసం . ఇప్పుడు క్రైస్తవ విశ్వాసానికి గుదిబండగా ఉన్న సోలార్‌పాడి గ్రామానికి చెందిన జారి పోయిన విశ్వాసి సుఖలాల్ పశ్చాత్తాపపడి ప్రభువు వైపు తిరిగి వెళ్లడం కోసం. పసలి గ్రామానికి చెందిన సురేష్, రుండ గ్రామానికి చెందిన అరంసింగ్ కుటుంబ సభ్యులకు సయోధ్య జరిగి శాంతియుతంగా జీవించేందుకు. సర్ములి గ్రామంలో చర్చి నిర్మాణం కోసం .

## రక్షణ మన దేవునికే చెందుతుంది!

'మధ్యప్రదేశ్‌లోని 1వ కోర్టు స్టేషన్‌కు చెందిన అరుణ్ అనే యువకుడికి ద్విచక్ర వాహనం ప్రమాదంలో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. మొదట్లో అతని పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రిలో చేర్చేందుకు వైద్యులు నిరాకరించారు. అయితే, తర్వాత అతడిని మరో ఆసుపత్రిలోకి తరలించారు. ఈ సమయంలో, విశ్వాసులు అతని కోసం హృదయపూర్వకంగా ప్రార్థించగా అతను పూర్తిగా కోలుకున్నాడు మరియు చర్చికి హాజరవుతున్నాడు.

**12 జూలై**
శుక్రవారం

***Happy Birthday***

జెస్సియా హారిస్, పి. కుప్పుస్వామి, బిద్యుత్ కుమార్ సింగ్

## ధుల్కోట్ & నేపానగర్

### గోపీకృష్ణ & మేనగ ఎల్

9 మంది వ్యక్తులు క్రీస్తును విశ్వసించారు. సికల్య , తాండ్య గ్రామాల్లో మహిళా సమ్మేళనం, ఆత్మ విజేతల శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. 33 మంది రెండు రోజుల ఉపవాస ప్రార్థన సమావేశంలో పాల్గొని తమ పొరుగు గ్రామాల ప్రజల రక్షణ కొరకు ప్రార్థించారు. రాణి గ్రామంలో చిన్న ప్రార్థన సెల్ ప్రారంభించారు. యువజన శిబిరంలో 48 మంది యువకులు పాల్గొని ప్రభువుకు సాక్షిగా జీవించేందుకు తమ జీవితాలను అంకితం చేసుకున్నారు.

పసోలి, తాండ్యా మరియు సిక్కలియా గ్రామాలలో మహిళా సభను విజయవంతంగా నిర్వహించడం కోసం. పలోసర్‌లో ఆత్మ విజేతల శిబిరం మంచిగా జరుగునట్లు. జీసస్ లైఫ్ ఫిల్మ్ మినిస్ట్రీ ద్వారా అనేకుల రక్షణ కొరకు. మూర్ఛ వ్యాధి నుంచి మప్పి గ్రామానికి చెందిన పల్లుబాయి వైద్యం కోసం.

## ఖల్వా

### ఐజాక్ ఆర్ & సీత

విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో 8 మంది వ్యక్తులు ప్రభువైన యేసుక్రీస్తును అంగీకరించారు. 8 గ్రామాలలో నిర్వహించిన సువార్త ప్రకటన ద్వారా చాలా మందికి సువార్త ప్రకటించబడింది. కాల్వ చర్చిలో 3 రోజుల ఉపవాస ప్రార్థనలు నిర్వహించగా 40 మంది పాల్గొన్నారు. బగాపురా, సలియకోడ, బాగువా మరియు రంజీర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొత్త పరిచయాలు. కోర్కు మరియు ఠాకూర్ ప్రజా సమూహాలకు సువార్త భాగస్వామ్యం చేయబడింది.

హెర్దా జిల్లాలో ఆరాధన కేంద్రం ఏర్పాటు కోసం. కోర్కు మరియు ఠాకూర్ ప్రజల మధ్య ఫలవంతమైన పరిచర్య జరగాలి. రక్తహీనతతో బాధపడుతున్న రాజేష్, యువరాజ్, ఐశ్వర్యల పిల్లల వైద్యం కోసం. కోర్కు పీపుల్ గ్రూప్ కోసం ప్లాన్ చేసిన మహిళా సమావేశంలో చాలా మంది మహిళలు పాల్గొని ఆశీర్వాదం పొందడం కోసం.

## ప్రభువును మహిమపరచినందున ప్రభువు గౌరవించాడు

జార్ఖండ్ రాష్ట్రంలోని పథర్‌గామా ఫీల్డ్‌కు చెందిన పూలదేవి బోరు బావిని తవ్వాలని నిర్ణయించుకుంది మరియు దాని కోసం కూలీలను నియమించింది. అయితే కూలీలు నీటి వనరులను కనుగొనడంలో తమకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవుళ్లను శాంతింపజేయడానికి స్థానిక దేవతలకు పూజ చేయాలని కోరుకున్నారు. కానీ పూల దేవి విశ్వాసి అయినందున దీనికి అంగీకరించలేదు మరియు బదులుగా దేవుని వాక్యాన్ని చదివి, ప్రభువును ప్రార్థించి, గొట్టపు బావిని తవ్వే ప్రక్రియను ప్రారంభించింది. దేవుడిని గౌరవించటానికి పూల దేవి యొక్క విశ్వాసాన్ని ప్రభువు గౌరవించాడు మరియు బోరు బావి చాలా తక్కువ లోతులో కూడా మంచి నీటి వనరులను కలిగి ఉంది. అందరూ ఆశ్చర్యపోయారు. మన ప్రభువు యొక్క అత్యంత పవిత్రమైన పేరు మహిమపరచబడింది.




*Happy Birthday*

శ్రీమతి బెనిల్డా దయసింగ్

## గుణ

### సతీష్ టి & షర్మిల ఎ

జోడు - శరత్‌బాయి 3 గర్భస్రావాల తర్వాత ఒక బిడ్డతో ఆశీర్వదించబడ్డారు. తీవ్రమైన వాంతులు మరియు విరేచనాల నుండి పిప్లికేడి చర్చి పెద్దకు ప్రార్థనల ద్వారా వైద్యం లభించింది. విషపూరితమైన తేలు కుట్టిన థాయాసింగ్ తన కుడిచేతిలో ప్రార్థనా తైలం రాసుకున్నప్పుడు ప్రభువు రక్షించాడు. నత్బేరి మరియు దకత్‌పులియా గ్రామ ప్రజలు సువార్త వినడానికి ఆసక్తి చూపుతున్నారు. పైడాస్ మద్యవ్యసనం నుండి విముక్తి పొందాడు మరియు ఇప్పుడు చర్చి సేవలకు హాజరవుతున్నాడు. వివిధ సమస్యల మధ్య కూడా మోహన్‌పూర్ చర్చిలో నీటి పంపు ఏర్పాటు చేయబడింది.

కొత్త విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండేందుకు. నడవలేని స్థితిలో ఉన్న దేవేంద్ర పరేలాను దేవుడు స్వస్థపరడాడు. టిబి నుండి రంజన మరియు కచాపటేల్ మరియు ధీనాబాయి యొక్క రెండు చేతులు కదలలేనివిగా మారాయి.

హూచ్ తయారు చేసి అమ్ముతూ జీవనోపాధి పొందుతున్న పారెల సంఘం మహిళల పశ్చాత్తాపం కోసం. రాబోయే ప్రజా విశ్వాసం ఒప్పుకునే కార్యక్రమం ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడం కోసం.

# బీహార్

## తూర్పు గంగానది ప్రాంతం

### బాబు పుష్పరాజ్ & రాచెల్ జోయిస్

రాణికంజ్ ప్రాంతంలోని 4 వ్యక్తులు మరియు సత్తాపూర్ ఫీల్డ్‌లోని 7 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా ఒప్పుకున్నారు. రాణికంజ్‌కి చెందిన నిత్యానంద్ పెద్ద ప్రమాదం నుండి రక్షించబడ్డాడు. కర్జన్ మరియు బబిదా గ్రామాలలో కొత్త పరిచయాలు ఏర్పడ్డాయి. మజ్వా గ్రామానికి చెందిన రేణుదేవి ఒక దుష్టశక్తి నుండి విముక్తి పొందింది.

కస్బా ప్రాంతానికి చెందిన సమనాధ్ రిషిదేవ్, రంజుదేవి , అమర్జీత్, అజయ్ మరియు జ్యోతి కుమారి క్రీస్తుయేసుపై విశ్వాసం ఉంచేలా. సిమ్రా ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆరాధన కేంద్రంలో చేరడానికి అనేక మంది ఆరాధకుల కొరకుక. ఊపిరితిత్తుల క్యాన్సర్ నాలుగో దశలో పోరాడుతున్న సత్తాపూర్ గ్రామానికి చెందిన వల్సర్ దేవి వైద్యం మరియు ముగ్గురు పిల్లల భవిష్యత్తు కోసం . సత్తాపూర్ ఫీల్డ్‌కు చెందిన పురాణి గ్రామంలోని విశ్వాసుల మధ్య శాంతి నెలకొనేందుకు.




**Happy Birthday**

వై. బెన్వర్, శ్రీమతి జికి ఎడ్వర్డ్

## మురలీగంజ్

### జాన్, డేవిడ్

ప్రార్థనలో ప్రభువుపై ఆధారపడి సొంత ఇళ్లు నిర్మించుకోగలిగిన దామసైనా గ్రామానికి చెందిన పోచుదేవి, పోచనాపూర్ గ్రామానికి చెందిన నరణ్యానికి. సబిదాబర్ని మరియు మకేష్ ఆరాధన కేంద్రాలలో బైబిల్ అధ్యయన సమావేశాలు చాలా నిశితంగా జరిగాయి . ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత రంజన్ కుమారికి ప్రభువు బిడ్డను ప్రసాదించాడు. సమర్థవంతమైన పరిచర్య కోసం దమసైనా మరి యు బహనాపూర్ సంఘాల్లో ఏర్పాటు చేసిన కొత్త పరిచయాల కోసం.

విశ్వాసంలో ఆధ్యాత్మికంగా నిరుత్సాహపడిన మీనాదేవి మరియు కిరందేవి ప్రభువులో బలపడాలని మరియు వారి హృదయాలలో పునరుజ్జీవనం పొందాలని. నిర్మాణంలో ఉన్న విశ్వాసుల ఇళ్లలో కొన్నింటిని వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలి. ఈ మిషన్ ఫీల్డ్‌లో బాధ్యతలు స్వీకరించిన కొత్త మిషనరీ డేవిడ్ మంచి ఆరోగ్యంతో ఆశీర్వదించబడాలని మరియు స్థానిక భాష నేర్చుకోవడానికి ఇక్కడ పరిచర్యలో స్థిరపడాలని.

## ఛత్తాపూర్

### కె రవి & సుధారాణి

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా ఒప్పుకున్న హర్యారా గ్రామంలోని 7 గురు వ్యక్తులు. ఆర్తీ దేవి సురక్షిత ప్రసవం కోసం. తీవ్రమైన కడుపు నొప్పి నుండి గుల్సన్ కుమారికి వైద్యం అందించినందుకు. బాబూలాల్ నదాకు సురక్షితమైన అపెండిక్స్ శస్త్రచికిత్స జరిగింది. పాప్డియా మరియు కర్హెన్ గ్రామాలలో సువార్త ప్రకటన కోసం తెరిచిన తలుపులను బట్టి.

హరియార గ్రామంలో ఆరాధన కార్యక్రమాలు నిర్వహించడంపై ఉన్న వ్యతిరేకత కోసం . క్రైస్తవ విశ్వాసాన్ని వ్యతిరేకించే అరవింద్ కుటుంబం పశ్చాత్తాపపడి మన ప్రభువు ప్రేమను రుచి చూడాలని. రమేష్ సదా మద్యపానిసత్వం నుండి విముక్తి కోసం. పురోని గ్రామ విశ్వాసులు ప్రభువు ఆత్మ మరియు మనస్సు యొక్క ఏకత్వంతో ఆరాధించడానికి. విశ్వాసులు తప్పుడు బోధను గుర్తించడానికి. విశ్వాసులు మరియు చర్చిల రక్షణ కోసం. వెనుకబడిన ముసహర్ పీపుల్ కమ్యూనిటీ గ్రూపులో ఉన్న టిబిని నిర్మూలించాలి. మా మిషనరీ భార్య సుధారాణి సురక్షిత ప్రసవం కోసం.

**15**
**జూలై**
సోమవారం

## *Happy Birthday*

శ్రీమతి కరోలిన్ రాణి విలియం, జీతేంద్ర దిగల్, పాడ్వి సోమాలియా మన్నుభాయ్, శ్రీమతి సుగుణ అరుల్ అసీర్, వల్వి నేతాజి దాదు, శ్రీమతి రౌత్ ఆషా కొంకణి సంపత్

## మధేపూర్రా

### జీవానందన్ & జోసెఫిన్ షీబా

సునీల్ పాశ్వాన్ కుటుంబం మొత్తం క్రీస్తును అంగీకరించారు. 2016లో విశ్వాసి దేవ్ నారాయణన్‌పై పెట్టిన తప్పుడు కేసు న్యాయస్థానం తీర్పుకు వచ్చింది మరియు నారాయణ అన్ని ఆరోపణల నుండి విముక్తి పొందారు. ప్రియా దేవి తన స్వంత భూమిని కొనుగోలు చేయడానికి ప్రభువు సహాయం చేసాడు.

పిరింజర్ రిషిదేవ్ తన భూమిని నమోదు చేసుకొనేటట్లు. నడవలేని స్థితిలో ఉన్న 3 ఏళ్ల మనీష్ కుమార్ వైద్యం పొందేందుకు. సోంకీ దేవి అప్పుల బాధ నుంచి బయటపడేందుకు. శాంతిని దేవికి సురక్షితమైన ప్రసవం కొరకు. రాబోయే సువార్త ప్రకటన సమావేశాలు మరియు మహిళల సమావేశాలు విజయవంతంగా నిర్వహించడం కోసం.

# జార్ఖండ్

## పథర్గాం

### క్రిషన్ కుమార్ & శాంతి లాల్

